రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## 50 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత



పోలీసుల స్వాధీనం చేసుకున్న అక్రమ రేషన్ బియ్యం


**దౌల్తాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**

వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలోని చంద్రకళ్ గ్రామ శివారులో కొడంగల్ నుండి కర్ణాటకలోని గుర్మిట్కల్‌కు అశోక్ లేల్యాండ్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న సుమారు 50 క్వింటల్ల పీడీఎస్ బియ్యాన్ని ఎస్ఐ తన సిబ్బందితో కలిసి పక్కా సమాచారంతో పట్టుకొని ఆ వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు. అక్రమాలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఈ సందర్భంగా హెచ్చరించారు.

## ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ జాన్‌శ్యాంసన్

**శామీర్‌పేట, అక్టోబరు 11, ప్రభాతవార్త**

మూడుచింతలపల్లి మండల ఎంపిడిఓ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ జాన్‌శ్యాంసన్ సందర్శించి ఉపాధి హామీ పనుల రికార్డులను తనిఖీ చేశారు. మంగళవారం మూడుచింతలపల్లి మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించి ఉపాధి హామీ పనుల రికార్డుల నిర్వాహణను ఆయన పరిశీలించారు. దీనిలో ఎంసిపల్లి మండల ఎంపిఓ, ఇన్‌చార్జి ఎంపిడిఓ బి.రవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ పనుల రికార్డులను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ జాన్‌శ్యాంసన్, పాల్గొన్న ఎంపిఓ, ఇన్‌చార్జి ఎంపిడిఓ బి.రవి, తదితరులు

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలి

**-మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్**
**-జిల్లాలో 116పరీక్షా కేంద్రాలు**
**-పరీక్షలు రాయనున్న 52,283మంది**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 11, ప్రభాతవార్త**

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బంధీగ నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండ అవసరమైన ఏర్పాట్లు చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పరీక్షల లైజనింగ్, అసిస్టెంట్ లైజనింగ్ అధికారులతో సమీక్షా సమావేశంను కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లాలో 116పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, వీటిలో 52,283మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే ఈ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు జరుగనున్నట్లు అధికారులకు వివరించారు. ఈ మేరకు అభ్యర్థుల సంఖ్యను పరిగణలోకి తీసుకుని అందుకు అనుగుణంగ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు, పొరపాట్లు జరగకుండ పకడ్బంధీగ ప్రశాంతంగ పరీక్షలు రాసేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగ 28రూట్లను ఏర్పాటు చేసినట్లు, టిఎస్‌పిఎస్‌సి పరీక్షలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ నిర్వహిస్తుందన్నారు. అధికార యంత్రాంగం చాలా అప్రమత్తంగ ఉండటంతో పాటు నిబంధనలను పాటించాలని అమలు జరిగేలా చూడాలన్నారు. పూర్తి బాధ్యత లైజనింగ్, అసిస్టెంట్ లైజనింగ్ అధికారులపైనే ఉంటుందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో అనువుగా టేబుల్స్, కుర్చీలు తప్పనిసరిగా ఉండాలని, పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండాలన్నారు. విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా సక్రమంగ ఉండే లా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాల 144సెక్షన్ అమలు ఉంటుందని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ హరీశ్ సూచించారు. అభ్యర్థులు ఇబ్బందులు పడకుండ పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌ను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా పత్రాలు ఇక్కడి నుంచే వెళుతున్నందున పటిష్ట బందోబస్తు కల్పించాలని అధికారు లకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సిం హ్మారెడ్డి, జాన్‌శ్యాంసన్, డిఆర్ఓ లింగ్యానాయక్, కలెక్టరేట్ ఎఓ వెంకట ేశ్వర్లు, ఆర్డీఓలు రవి, మల్లయ్య, లైజనింగ్, అసిస్టెంట్ లైజనింగ్ అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరీశ్, పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, తదితరులు

## రైతులకు సబ్సిడీపై విత్తనాలు

**-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**



ఇబ్రహింపల్లిలో రైతులకు సబ్సిడీపై విత్తనాలను అందజేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ళ, అక్టోబర్ 11, ప్రభాతవార్త :**

రైతులకు సబ్సిడిపై విత్తనాలను అందించడమే ప్రభుత్వ లక్షమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. జాతీయ ఆహర భద్రత మిషన్ తరపున మంగళవారం చేవెళ్ల మండలం ఇబ్రహింపల్లి గ్రామంలో సబ్సిడిపై తెల్ల కుసుమల గింజలను అందజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ వ్యవసాయ రంగంను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం నిరంతరం సిఎం కెసిఆర్ పాటుపడుతున్నారన్నారు. రైతులకు పెట్టుబడులకు రైతు బంధు పథకంతో నగదును అందజేస్తున్నామన్నారు. పంటలు వేసేందుకు ప్రతి రైతుకు సబ్సిడిపైన విత్తనాలను అందజేస్తున్నామన్నారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి విత్తనాలను తీసుకోవాలన్నారు. రైతు ప్రభుత్వంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ క్రిష్ణారెడ్డి, ఇబ్రహింపల్లి సర్పంచ్ మంజూల జంగారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ రంగారెడ్డి, మండల పార్టీ అద్యక్షుడు పెద్దోళ్ల ప్రబాకర్, నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, రామరెడ్డి, రాములు గౌడ్, పైండ్ల వెంకట్‌రెడ్డి, వ్యవసాయ అధికారిణి తులసి పాల్గొన్నారు.

# అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**-ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**
**-సర్వసభ్య సమావేశంలో అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం**

**మాడ్గుల, అక్టోబర్11, ప్రభాతవార్త:-**

మండలంలోని అధికారులు విధుల పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్‌యాదవ్ అధికారులను హెచ్చరించారు. మంగళవారం ఎంపీపీ గౌరవరం పద్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ముఖ్యఅథితిగా హాజరైయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పని చేస్తున్న అధికారులు విధుల పట్ల అలసత్యం వైయిస్తే చర్యలు తప్పవని అన్నారు. సమావేశం ప్రారంభంలోనే ఉతరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములయం సింగ్ యాదవ్ మృతికి రెండు నిమిషాలు సభ మౌనం పారటించింది. అనంతరం మొదటగా వైద్య ఆరోగ్యశాఖ పై సమీక్ష నిర్వహించారు. మండలంలోని కరోనాతో ఎంత మంది చనిపోయారో ఎంత మందికి 50 వేల పరిహారం అందిందో సభకు తెలుపాలని సర్పంచ్‌లు రవిందర్‌రెడ్డి, పులికంటి లక్ష్మయ్యలు అన్నారు. సభ్యులందరికి నివేదిక అందజేస్తామని డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. ఇటివల ఇబ్రహీంపట్నంలో కుటుంబ నియంత్రణ అపరేషన్ చేయించుకుని మృతి చేందిన మహిళల కుటుంబాలకు 25లక్షల ఎక్స్‌గ్రేషియ ప్రకటించి, కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉదోగ్యం ఇవ్వలని సభ తీర్మాణం చేపింది. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని కలకొండ సర్పంచ్ రవిందర్‌రెడ్డి, బ్రాహ్మణపల్లి సర్పంచ్ పులికంటి లక్ష్మయ్యలు అన్నారు. గిరిజన తాండలలో మూతబడిన పాఠశాలను తిరిగి ప్రారంభించాలని సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. ఉపాధ్యాయులు పాఠశాల సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడుతూ సమయం వృథ చేస్తున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో ఉపాధ్యాయులు విడుతలవారిగా పాఠశాలకు హాజరు అవుతున్నారని సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య అన్నారు. మన ఊరు మనబడిలో కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో కనిస వసతులు తీసుకోద్దమని ఎమ్మెల్యే అన్నారు. 30లక్షల నిధులకు పైబడిన వాటినికి కనిసం టెండర్‌కు ఎవరు ముందుకు రావడం లేదని కొల్కులపల్లి ఎంపీటీసీ సభ్యులు కిషన్‌రెడ్డి అన్నారు. కొంత మంది ఉపాధ్యాయులు ప్రభుత్వం డిప్యుటేషన్ రద్దు చేసినా హైదరాబాద్‌లో పనిచేస్తున్నారని కిషన్‌రెడ్డి సభ దృష్టికి తీసుకొచ్చారు. హైదరాబాద్‌కు డిప్యుటేషన్ వేళ్లిన ఉపాధ్యాయులు వేంటనే వారి స్థానలకు రావలని తీర్మాచేయాలని ఎమ్మెల్యే సభను అదేశించారు. కొల్కులపల్లి పాఠశాలలో మధ్యన భోజనం నసిరకం బియ్యంతో భోజనం వండుతున్నట్లు, నాణ్యమైన బియ్యం పాఠశాలకు సరపరా చేయాలని కిషన్‌రెడ్డి అన్నారు. మీషన్ భగీరత అధికారుల పనితీరు పట్ల సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాలకు నీరు అందించడంతో విఫలం అయ్యారని సభ్యులు అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ శంకర్‌నాయక్, పిఎసిఎస్ చైర్మెన్ తిర్మల్‌రెడ్డి, ఎంపీటీసీలు పులికంటీ లక్ష్మీ, జైపాల్‌రెడ్డి, భారతి, తిర్పతమ్మ వెంకటయ్యగౌడ్, సర్పంచ్‌లు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, యాదిరెడ్డి, పుష్పలత వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతి నిధులు పాల్గోన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

## విఆర్‌ఏల మహాధర్నా భగ్నం..ముందస్తు అరెస్ట్



ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ముందస్తు అరెస్టయిన విఆర్‌ఏలు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**

విఆర్‌ఏల జేఏసీ మంగళవారం తనపెట్టిన మహాధర్నాను పోలీసులు భగ్నం చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ విఆర్‌ఏలు గత 79 రోజులుగా నిరవధికసమ్మెను కొనసాగిసు_న్నారు. విఆర్‌ఏల నేపథ్యంలో ఘట్‌కేసర్ పోలీసులు విఆర్‌ఏల ఇళ్లకు వెళ్లి కొందరు విఆర్‌ఏలను ముందస్తుగా అరెస్ట్ చేశారు. విఆర్‌ఏల జేఏసీ అధ్యక్షులు ఈగ కృష్ణతో పాటు యాట రమాకాంత్, సత్యనారాయణ, చంద్రకాంత్‌లను పోలీసులు ఉదయమే అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి తర్వాత వారి సొ ంతపూచికత్తుపై విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్బం ధాలు, ముందస్తు అరెస్టులతో విఆర్‌ఏల ఆందోళనను అణచివేయాలని ప్రయత్ని స్తుందని తమ డిమాండ్లు నెరవేర్చేదాక పోరాటం చేస్తామని విఆర్‌ఏల జేఏసీ అధ్యక్షులు కృష్ణ స్పష్టం చేశారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా దర్గ దయాకర్‌రెడ్డి



దయాకర్‌రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి మల్లారెడ్డి

**మేడిపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**

మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా పీర్జాదీగూడ నగరానికి చెందిన దర్గ దయాకర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమిస్తూ జారీ అయిన ఉత్తర్వులను ఆయన అందుకున్నారు. ఈసందర్భంగా ఆయన పీర్జాదీగూడ నగరానికి చెందిన పలువురు నాయకులతో మంత్రి మల్లారెడ్డిని మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పీర్జాదీగూడ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్‌గా, ఉమ్మడి రంగారెడ్డిజిల్లా టిడిపి ప్రధానకార్యదర్శిగా, టిఆర్ఎస్ జిల్లా ప్రధానకార్యదర్శిగా, పీర్జాదీగూడ నగర బిఆర్ఎస్ అధ్యక్షునిగా వివిధ హోదాల్లో పనిచేసిన దయాకర్‌రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులు కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. కాగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన దర్గా దయాకర్‌రెడ్డిని మంత్రి మల్లారెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దర్గ దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ..తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కేటీఆర్, ముఖ్యమంత్రి కేసీఆర్‌లకు ప్రతే ్యక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల అభివృద్ధి కోసం పాటుపడతానని వెల్లడించారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు చింతల నరసింహారెడ్డి, దేవ్‌సింగ్‌నాయక్, పాశం రాజుయాదవ్, రాజరాజు, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు ఫౌష్టికాహారం పంపిణీ

**-మూడు గ్రామాల్లో పర్యటించిన వైనం**

**శామీర్‌పేట, అక్టోబరు 11, ప్రభాతవార్త**

హెచ్‌బిఎల్ సంస్థ వారి ఆధ్వర్యంలో దేవరయాంజాల్, పోతాయిపల్లి, మందాయిపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడి కేంద్రాలకు ఫౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం జరిగింది. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో గల మూడు అంగన్‌వాడికేంద్రాలకు హెచ్‌బిఎల్ వారు ఫౌష్టికాహారంను పంపిణీ చేశారు. దేవరయాంజాల్‌లోని అంగన్‌వాడి కేంద్రాలను హెచ్‌బిఎల్ సిఎస్ఆర్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, హెచ్‌బిఎల్ డిప్యూటీ మేనేజర్ ఉషాదేవి, జిల్లా చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ మెంబర్ బిఎన్ రాంమోహన్‌లు పాల్గొని ఫౌష్టికాహారంను అందజేశారు. ఈ సందర్భంగ హెచ్‌బిఎల్ సిఎస్ఆర్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో (తెలుగు రాష్ట్రాల్లో) 100అంగన్‌వాడి కేంద్రాలకు ఫౌష్టికాహారం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దీనిలో అరటిపండ్లు, పాలు, చిక్కి, పలకలు, పాలు తాగటానికి మిల్క్ మగ్స్ ఇవ్వటం జరిగిందన్నారు. దేవరయాంజాల్ అంగన్‌వాడి సెంటర్లతో పాటు పోతాయిపల్లి, మందాయిపల్లి అంగన్‌వాడి కేంద్రాలకు కూడ ఫౌష్టికాహారం పంపిణీని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ది రాములు, అంగన్‌వాడి టీచర్లు సరస్వతి, లక్ష్మమ్మ, వీరమణిలు, పోతాయిపల్లి, మందాయిపల్లి గ్రామాల అంగన్‌వాడి టీచర్లు కూడ పాల్గొన్నారు.



పోతాయిపల్లిలో ఫౌష్టికాహారంను అందజేస్తున్న హెచ్‌బిఎల్ సిఎస్ఆర్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, పాల్గొన్న డిప్యూటీ మేనేజర్, అంగన్‌వాడి టీచర్, తదితరులు

# రిక్షా కాలనీలో పోలీసుల కార్డెన్‌సెర్చ్..

**-సరైన దృవపత్రాలు లేని వాహనాలు సీజ్.**
**-శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి**
**-డీఎస్పీ సత్యనారాయణ**

**వికారాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**

పట్టణంలోని రిక్షా కాలనీలో పోలీసులు మంగళవారం తెల్లవారుజామున కార్డెన్ సర్చ్ నిర్వహించారు. వికారాబాద్ డీఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్డెన్ సర్చ్‌లో డీఎస్పీతోపాటు ఇద్దరు సీఐలు, ఇద్దరు ఆర్ఎస్ఐలు, ఆరు మంది ఎస్ఐలు, ముగ్గురు ఏఎస్ఐలు, ఒకరూ ఏఆర్ ఎస్ఐ, 11 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 56 మంది కానిస్టేబుళ్లు, 16 మంది మహిళా పోలీసులు, ముగ్గురు హోంగార్డులు రిక్షా కాలనీలోని ప్రతిఇంటిని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సరైన దృవ పత్రాలు లేని 20 ద్విచక్ర వాహనాలు, మూడు కార్లు, నాలుగు ఆటోలు సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ సత్యనారాయణ మాట్లాడుతూ. అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా కొత్తగా కాలనీలో కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. సంఘ విద్రోహ శక్తులకు ఆశ్రయం ఇవ్వడం కూడా నేరమవుతుందని హెచ్చరించారు. అపరిచుతులు, అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు, డయ ల్ 100 కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. యూనిఫామ్ లేని పోలీసుగా ప్రతి పౌరుడు బాద్యతగా వ్యవహరిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ సీఐ టి.శ్రీ ను ఉన్నారు.



కార్డన్‌సెర్చ్‌లో మాట్లాడుతున్న డీఎస్పీ సత్యనారాయణ

# ధరణి లోపాలను వెంటనే సవరించాలి

**యాచారం, అక్టోబర్ 11 ప్రభాతవార్త**


ధరణి పోర్టల్‌లోని లోపాలను వెంటనే సవరించి భూ సమస్యలు పరిష్కరించాలని యాచారం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య మాట్లాడుతూ ధరణి లోపాల వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని, రైతులకు రైతుబంధు, రైతుభీమా, రుణ సౌకర్యం, రుణమాఫీ లాంటి ప్రభుత్వ పథకాలు అందకుండా రైతులు నష్టపోతున్నారన్నారు. దాంతో పాటు భూమిపై హక్కు కూడా కోల్పోతున్నారన్నారు. 2016లో ప్రభుత్వం ధరణి వెబ్‌సైట్ ప్రారంభించినప్పటికీ నేటికీ భూ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. వెంటనే ధరణి లోపాలను సవరించి రైతుల భూ సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ సుచరితకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు తావు నాయక్, గొర్రెలు, మేకల కాపరుల సంఘం జిల్లా కార్యదర్శి మల్లేష్, ధర్మన్నగూడ సర్పంచ్ భాషయ్య, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ కావాలి జగన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పోలే శివ, యువజన సంఘం నాయకులు జంగయ్య, విప్లవ్ కుమార్, సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.



తహసీల్దార్ సుచరితకు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

## కాంగ్రెస్ నాయకులతో మాజీ మంత్రి సమావేశం

**వికారాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే సోషల్ మీడియా ముఖ్య పాత్ర వహించాలని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మాజీ మంత్రి నివాసంలో సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి చామల రఘుపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ప్రసాద్‌కుమార్ హాజరై ప్రసంగించారు. ఏదైనా సమాచారం ప్రజల్లోకి క్షణాల్లో వెళ్లాలంటే అది కేవలం సోషల్ మీడియా ద్వారానే సాధ్యం అవుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు ఎండకడుతూ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత ప్రతిఒక్క కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బాధ్యత అని అన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుధాకరెడ్డి, ఆయా మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, రవీందర్, పిజవెంకటేశం, కౌన్సిలర్ మురళి, నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, యాదగిరి, నర్సిములు, దోమ శ్రీదర్, విజయ్‌కుమార్, నరేందర్, సిద్దు, ఆజామ్, తౌఫిక్, బాలకృష్ణ, జిలానీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

# డ్రైనేజీలైనుపై మట్టి తొలగింపు..సెట్‌బ్యాక్ పాటించాలి

**-టీపీఓతో స్థల యాజమాని, నాయకుల వాగ్వాదం**
**-మంత్రి మల్లారెడ్డి చెబితేనే గోడ నిర్మాణం**
**-అధికారుల తీరుపై స్థానికుల నిరసన**

**ఘట్‌కేసర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ చౌరస్తాలో మంగళవారం పట్టణ ప్రణాళిక అధికారి డ్రైనేజీలైనుపై పోసిన మట్టిని తొలగించారు. సర్వేనంబర్ 237 లోని హెచ్ఎండిఏ వెంచర్‌లో మర్రిపల్లిగూడకు చెందిన శివరాత్రి సువర్ణ వెంకటేశ్ 3వ నంబర్ ప్లాట్‌ను గతంలో స్థలం కొనుగోలు చేశారు. బస్టాప్ వెనుక ఈఉన్న ప్లాటుకు ఇటీవల హద్దులు వేసుకొని బేస్‌మీట్ నిర్మించి మట్టితో నింపారు. కాగా బస్టాప్ వెనుక నుంచి భూగర్భడ్రైనేజీలైను ఉండగా లైను మీదుగా మట్టి పోశారని స్థానిక నాయకులు మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. మెయిన్‌రోడ్డు నుంచి ప్లాట్‌కు మధ్య స్థలంలో డ్రైనేజీలైను ఉండగా మట్టిపోయడంతో కమీషనర్ ఆదేశాల మేరకు ఘట్‌కేసర్ టీపీఓ హాబిబున్నిసా సిబ్బందితో చేరుకొని జేసీబీతో మట్టి తొలగించి గోడను కొంచెం కూల్చివేశారు. మెయిన్‌రోడ్డు నిబంధనల ప్రకారం నిర్ణిత సెట్‌బ్యాక్ చేసుకొని నిర్మాణం చేపట్టాలని లేకుండా కూల్చివేస్తామని స్పష్టం చేశారు. టీపీఓ వాస్తవం తెలుసుకోకుండా వచ్చి తన ప్లాటులో పోసిన మట్టిని తొలగించడం తగదన్నారు. మంత్రి మల్లారెడ్డి తమకు ఇచ్చిన హమీతోనే ప్లాట్‌కు బేస్‌మీట్ నిర్మించి మట్టి పోశామని అధికారులు వచ్చి తొలగించడం సరికాదని ప్లాట్ యాజమాని భర్త వెంకటేశ్, ఆర్‌బిఎస్ జిల్లా సభ్యులు చిలుగూరి మంకయ్య, చిలుగూరి లక్ష్మణ్ తదితరులు టీపీఓతో వాగ్వివాదానికి దిగారు. తన ప్లాటు ముందుగా శుభ్రంగా ఉండాలని మట్టితో చదును చేయించామని డ్రైనేజీ లైనును ఆక్రమించుకోలేదని, గోడ నిర్మాణం చేయలేదని, డ్రైనేజీ పైపులైను ధ్వంసం చేయలేదని వెంకటేశ్ టీపీఓకు తెలిపారు. కొందరు కక్ష్య పూరితంగా తనపై తప్పుడు ఫిర్యాదు చేసి అధికారులతో కూల్చివేయించే ప్రయత్నం చేస్తున్నారని దీనిపై మంత్రి మల్లారెడ్డికి గతంలో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్ఎఫ్‌సీ నగర్ హెచ్ఎండిఏ లేఔట్‌లో పార్కు, ఖాళీస్థలాలు, రోడ్లను బైనంబర్లతో అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించుకొని అన్యాక్రాంత ం చేసిన వారిని వదిలిపెట్టి తన ప్లాట్ ముందు మట్టిని పోసి శుభ్రంగా చేస్తే డ్రైనే జీలైన్ మీద మట్టిపోశారని టీపీఓ కూల్చివేతకు రావడం ఎంత వరకు సమంజసమని వెంకటేశ్ అధికారులను ప్రశ్నించారు. అధికారులు నాయకుల చేతిలో కీలుబొమ్మలుగా మారి అవగాహన లేని పనులు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.



ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ చౌరస్తాలో డ్రైనేజీ లైను మీదపోసిన మట్టిని తొలగింపజేయిస్తున్న టీపీఓ హాబిబున్నీసా(టీపీఓతో వాగ్వివాదం చేస్తున్న స్థానికులు)

## ఎస్‌బిఐ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : బ్యాంకు మేనేజర్ సునీత



నామినీకి భీమా చెక్కు అందజేస్తున్న బ్యాంకు మేనేజర్ సునీత

**యాచారం, అక్టోబర్ 11 ప్రభాతవార్త**

ప్రధాన మంత్రి జీవన జ్యోతి, సురక్షా భీమా యోజన పథకాలను ఖాతాదారులంతా సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ సునీత అన్నారు. మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలోని ఎస్‌బిఐ బ్రాంచిలో మేడిపల్లి గ్రామానికి చెందిన గదల నగేష్ ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజనం పథకం బీమా చేయించి ఇటీవల మృతి చెందడంతో మంగళవారం మృతుని భార్య, నామిని కృష్ణవేణికి పథకం ద్వారా మంజూరైన రూ. 2 లక్షల భీమా చెక్కును బ్రాంచి మేనేజర్ అందజేశారు. ఈ సందర్బంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి జీవన జ్యోతి, సురక్షా భీమా యోజన పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది సతీష్, లక్ష్మి, భాదిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకందారులు ఆర్థికంగా ఎదగాలి

**-ఎస్‌డిఎల్‌సిడిఓ అసిస్టెంట్ రిజిస్టర్ మాధవరెడ్డి**



మేకగూడలో నూతన గొర్రెల పెంపకందారుల నూతన సంఘం ఎన్నిక దృశ్యం

**నందిగామ అక్టోబర్11,ప్రభాతవార్త :**

గొర్రెల,మేకల పోషణపై ఆధారపడి జీవించే వారందరూ ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎస్‌డి ఎల్‌సిడిఓ అసిస్టెంట్ రిజిస్టర్ మాధవరెడ్డి అన్నారు.నందిగామ మండలం మేకగూడ గ్రామంలో రాష్ట్ర పశువైద్యశాఖ అధ్యక్షుడు విష్ణువర్ధన్ గౌడ్,ఎస్‌డిఎల్‌సిడిఓ అసిస్టెంట్ రిజిస్టర్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో గొర్రెల పెంపకందారుల సంఘాన్ని ఎకగ్రీవంగా ఎన్నుకొంది.గ్రామంలో ఎన్నుకున్న శ్రీమల్లీఖార్జున యాదవ్ సంఘం అధ్యక్షుడుగా కురువ మల్లేష్ యాదవ్,ఉపాధ్యాయుడు యాదయ్య యాదవ్,డైరెక్టర్లు ఎడ్ల లలిత,పట్నం శంకరమ్మ,గోవు మల్లేష్, వంగూరు కుమార్,మాజీ అధ్యక్షుడు అరటి మల్లేష్,సింగిల్ విండో డైరెక్టర్ కురవ యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా సినిమాను ఆదరిస్తేనే పరిశ్రమ కళకళలాడుతుంది

**-సినీ నిర్మాత చుక్క మంజుల యాదవ్**



మాట్లాడుతున్న నిర్మాత మంజుల యాదవ్

**పెద్దేముల్, అక్టోబరు 11,ప్రభాతవార్త:**

కుటుంబ సమేతంగా సినిమాను ఆదరిస్తేనే పరిశ్రమ కళకళలాడుతుందని,తద్వారా కళాకారులకు అవకాశం లభిస్తుందని సినీ నిర్మాత చుక్క మంజుల యాదవ్ అన్నారు. పెద్దేముల్ మండలం జనగాం గ్రామానికి చెందిన చుక్క మంజుల యాదవ్ షార్ట్ ఫిల్ములు తీసిన అనుభవంతో ఆమే సొంతంగా నూతన నటినటులతో మన్నించవా అనే సినిమాను తీశారు. తన స్వంత గ్రామంలోని జనం మధ్యనే తన సినిమా ఈవెంట్ నిర్వహించాలని తలచి సోమవారం రాత్రి జనగాం గ్రామంలో మన్నించవా మూవీ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ నెల 28న విడుదల కానున్న మన్నించవా సినిమాలోని కుంభమేళా వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. సినిమాలోని పాటను చూస్తు గ్రామస్థుల ఈలలు, కేరింతలతో మంచి స్పందన లభించింది. ఈ సందర్బంగా మంజుల మాట్లాడుతూ సమాజంలో చాల మంది ఆడపిల్లలను భారంగా భావించి పెళ్ళీడు వయసు రాకముందే పెళ్ళిలు చేసి పంపుతున్నారని, తద్వారా వారి పైన భారం పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. నేటి సమాజంలో మహిళలే మహరాణులని,వారు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. ప్రతిఒక్కరు మన్నించవా సినిమాను ఆదరించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ పెద్దలు ముకుంద్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, జర్నలిస్టులు వెంకట్‌రెడ్డి, బి.రమేష్‌లు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన మంజుల సిని నిర్మాతగా మారి సోంత గ్రామంలోనే మన్నించవా సినిమా ఈవెంట్‌ను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మునుముందు కొత్త సినిమాలను నిర్మించిన గ్రామానికి చెందిన యువకులకు అవకాశం కల్పించేలా చూడాలని మంజులను కోరారు. కన్నతల్లిని, పుట్టిన ఊరును మరువరాదని పెద్దలు చెబుతున్న సామేతను మంజుల భర్తి చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిటిసి స్వప్న మధుసూధన్‌రెడ్డి, హీరో శివమ్ మల్హోత్ర, హీరోయిన్ అనుశ్రీ, డైరెక్టర్ రమేష్ గౌడ్, కోడైరెక్టర్ రాజశేఖర్, ఆర్టిస్టులు దేవిశ్రీ, భవాని శంకర్, యాంకర్ అమృత బిందు, వెంకట్, గ్రామస్థులు పోల చందు, కేసి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో నీటి సమస్యను తీర్చిన రవీందర్ రెడ్డి

**మొయినాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :**

మొయినాబాద్ మండలంలోని అమ్డాపూర్ గ్రామంలోని జిల్లాపరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్ధులు నీటి కోరతతో ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి తనవంతు బాధ్యతగా వేయి లీటర్ల మిని వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటుచేయించారు, ఈ సందర్బగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నా వంతు బాధ్యతగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్ధులు నీటి సమస్య ఉందని తెలిసిందని నా యొక్క పుట్టినరోజు సందర్బంగా డబ్బులను విచ్చలవిడిగా దావత్‌ల పేరుతో దుర్వినియోగం చేయకుండా ఆ డబ్బులతో పేద విద్యార్ధులకు ఏదైన సహయం చేయాలి నిర్ణహించుకోని ఈ కార్యక్రమాన్ని తీసుకోని నీటి ట్యాంక్‌ను ఏర్పాటుచేశానన్నారు, ఈ కార్యక్రమంలో అమ్డాపూర్ గ్రామ సర్పంచ్ బురుగు బూరుగు రవళి, గోపిక్రిష్ణ రెడ్డి, పాఠశాల ప్రధానోపద్యాయులు గిరిజ, విద్యార్థులు, గ్రామ పెద్దలు తధితరులు పాల్గోన్నారు.



# హత్యాయత్నం నిందితుల అరెస్ట్

**-వివరాలు వెల్లడించిన మోమిన్‌పేట సీఐ వెంకటేశం**




విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న మోమిన్‌పేట సీఐ వెంకటేశం

**వికారాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**

మోమిన్‌పేట మండలం రాళ్ళగుడుపల్లిలో లక్ష్మీదాస్ గౌడ్ పై పలువురు నింధితులు కత్తితో దాడీ చేసి పరారైన సంఘటన పాతకులకు విధితమే. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన టాస్క్‌ఫోర్సు పోలీసులు, మోమిన్‌పేట పోలీసులు నిందితులను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి మోమిన్‌పేట సీఐ వెంకటేశం మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. మండల పరిధిలోని రాళ్ళగూడుపల్లి గ్రామానికి చెందిన ఆశీరెడ్డి, మాచెడపల్లి ప్రసాద్‌గౌడ్‌లు ఓ గొడవ విషయం మనస్సులో పెట్టుకొని సోమవారం ఎంఆర్ఎఫ్ కంపెనీకి ఉద్యోగరిత్యా వెళ్తున్న అదే గ్రామానికి చెందిన గౌండ్ల లక్ష్మి దాస్‌గౌడ్‌పై మార్గ మద్యలో రాళ్ళగుడుపల్లి గేటు సమీపంలో కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. తదనంతరం నింధితులు పారిపోయారు. ఈ విషయంలో బాధితుని తమ్ముడు శ్రీకాంత్ గౌడ్ ఫిర్యాదు మేరకు మోమిన్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నింధితులకు అదే గ్రామానికి చెందిన బోయిని అంజయ్య అనే వ్యక్తి గౌండ్ల లక్ష్మిదాస్ గౌడ్‌ను చంపడానికి కత్తి ఇచ్చినట్లు పోలీసు విచారణలో తేలింది. ఆశీరెడ్డి, ప్రసాద్‌గౌడ్‌లతో పాటు బోయిని అంజయ్యను సైతం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించిన నింధితులను టాస్క్‌పోర్స్ పోలీసులు, మోమిన్‌పేట్ పోలీసులు సంయుక్తంగా కలిసి 24 గంటలలోనే నేరస్తుల ు పట్టుకొని రిమాం డ్‌కు పంపనైనదని, కేసు దర్యాప్తులో చురుకుగా వ్యవహరించిన టాస్క్‌ఫోర్సు సిబ్బంది, ఎస్ఐ విజయ్ ప్రకాష్ ను సీఐ వెంకటేశం అభినందించారు.

# పోలీస్ స్టేషన్ ముందు గిరిజన మహిళ హల్‌చల్

**-పోలీస్ సిబ్బందికి ముచ్చమటలు పట్టించిన వైనం**



నందిగామ పోలీస్ స్టేషన్ ముందు కర్ర పట్టుకొని హల్‌చల్ చేస్తున్న గిరిజన మహిళ

**నందిగామ అక్టోబర్11,ప్రభాతవార్త :**

భర్త చేసిన తప్పును సరిదిద్దాల్సి న ఓ గిరిజన మహిళ పోలీస్ స్టేషన్ ముందు హల్‌చల్ సృష్టించింది.పైగా కర్ర చెత పట్టుకొని పరుష పద జాలంతో దూషిస్తూ అడ్డొచ్చిన పోలీస్ సిబ్బందిపై దాడికి పునుకుంది.సంఘటన వివరాల్లోకి వెళ్లితే....నందిగామ మండల కేంద్రం పరిధిలోని బండకుంట తండాకు చెందిన గోపాల్ నాయక్, సేన్యానాయక్‌లు ఆదివారం రాత్రి నందిగామకు చెందిన ప్రవీణ్ కుమార్ రెడ్డికి చెందిన సెప్టిక్ ట్యాంకర్ నుండి బ్యాట్రి దోంగిలిస్తూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.ఈ సంఘటనపై నందిగామ పోలిసులు సెప్టిక్ ట్యాంకు యాజమాని ఫిర్యాదు మేరకు ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు పోలిసులు తెలిపారు.ఇదిలా ఉంటే దోంగ తనం కేసులో నిందితునిగా ఉన్న గోపాల్ నాయక్ భార్య మంగళవారం ఉదయం నందిగామ పోలిస్ స్టేషన్‌కు వచ్చి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్యకు జరిగిన ఘటనను వివరించింది.సరేనమ్మా..! రేపు మీ భర్తతో పోలిస్ స్టేషన్‌కు రమ్మని ఆమెకు నచ్చచెప్పి పంపించారు.ఓ గంట సేపటికి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ స్టేషన్ నుండి బయటకు వెళ్లిన సమయం చూసి సదరు గిరిజన మహిళ లాఠీ చెత పట్టుకొని సెప్టిక్ ట్యాంకర్ యాజమానిని,అడ్డోచ్చిన పోలిస్ సిబ్బందిని పరుశపదజాలంతో దూషిస్తూ వీరంగం సృష్టించింది.సెప్టిక్ ట్యాంకర్ యజమాని నుండి ఐదు వేలు ఇప్పించాలని లేదంటే ఇక్కడి నుండి కదలేది లేదని వెంట తెచ్చుకున్న కర్రతో నెత్తిన కొట్టుకుంటూ,ఆపడానికి వచ్చిన మహిళ పోలీస్ సిబ్బందిని సైతం తోసెస్తూ వీరంగం సృష్టించింది.అతి కష్టం మీద మహిళ కానిస్టేబుళ్ళు గిరిజన మహిళను భుజ్జగించి శాంతిపజేయడం కోసమెరుపు

## అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలి

**ఎంపిపి మహిపాల్‌రెడ్డి**

**సిర్గాపూర్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** అధికారులు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని ఎంపీపీ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి అన్నారు. మంగళ వారం సిర్గాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భం గా వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు వివిధ సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.దీనికి మహిపాల్‌రెడ్డి స్పందించి ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి సహకారంతో గ్రామాల్లోని సమస్యలను దశల వారీగా అభివృద్ధి చేసుకుందామన్నారు. తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుంద న్నారు. గ్రామాలోన సీసీ రోడ్లు, ఆకాశ దీపాలు, సబ్‌స్టేషన్లు, ఇలా అనేక రకాల అభివృద్ధి చేసిన ఘనత తెరాస ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షులు పరాగ్‌బాయ్ మాధవరావు, ఎంపీ డీఓ సుజాత, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**సంగారెడ్డి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నారాయణఖేడ్ లియాఫీ జేఏసీ నాయకులు సంగారెడ్డి, మాధవరావు అన్నారు. మంగళవారం లియాఫీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు ఎల్ఐసీ కార్యాలయం సమీపంలో ఏజెంట్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ఐసీ పాలసీలపై విధిస్తున్న జీఎస్టీని తొలగించి పాలసీలపై తీసుకున్న రుణాలపై వడ్డీ తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. న్యాయమైన సమస్యల పరిష్క రంలో యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తోందని వారు పేర్కొన్నారు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం స్పందించి న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిఏడల ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్ర మంలో ఆ సంఘం బాధ్యులు, దుర్గయ్య,పాల్గొన్నారు.

## వీర శైవ లింగాయత్‌లను ఓబిసిలో చేర్చాలి

**పటాన్‌చెరువు, అక్టోబరు 11, ప్రభాతవార్త:** వీర శైవ లింగాయత్‌లను ఓబిసిలో చేర్చాలని సంఘం పటాన్‌చెరువు శాఖ గౌరవ అధ్యక్షుడు ఆకుల శంకరప్ప, అధ్యక్షుడు శివరాజ్‌పాటిల్, ప్రధానకార్యదర్శి అవంచా సుధాకర్ ఆధ్వర్యంలో ఓబిసి మోర్చ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్‌ను కోరారు. మంగళవారం లక్ష్మణ్‌కు వినతిపత్రం అందచేశారు. అనం తరం శంకరప్ప మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో లింగాయత్‌లను బిసిలో చేర్చారని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పాడ్డాక శాసనసభలో లింగాయత్‌లను ఓబిసిలో చేర్చాలని రాష్ట్రప్రభుత్వం తరపున ఓబిసి చైర్మన్ కు విన్నవించినట్లు గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గంలో, పేదరికంలో ఉన్న లింగాయత్‌లను ఓబిసిలో చేర్చితే విద్యార్థులకు ఉద్యోగ, చదువురీత్యా ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వీరశైవ లింగా యత్ సమాజ్ బాధ్యులు యశ్వంత్, చంద్రశేఖర్,సంగప్ప ఉన్నారు.

## తెలంగాణ భవన్‌కు తరలివెళ్లిన టిఆర్ఎస్ నాయకులు

**పటాన్‌చెరువు, అక్టోబరు 11, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆధ్వర్యం లో మంగళవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రస్థాయి విద్యార్థి, యువజన విభాగాల సమావేశానికి పటాన్‌చెరువు నియోజకవర్గంనుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువకులు తరలివెళ్లారు. టిఆర్ఎస్ పార్టీ యువత విభాగం రాష్ట్ర నాయకులు గూడెం విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరారు. కార్యక్రమంలో యువత విభాగం నాయకులు మోరాజ్‌ఖాన్, విద్యార్థి విభాగం జిల్లా కో-ఆర్డినేటర్ కృష్ణకాంత్ యాదవ్, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ చెన్నారెడ్డి తదితరులు ఉన్నారు.

## గ్లోబల్ లైట్‌హౌస్ నెట్‌వర్క్ గుర్తింపును దక్కించుకుంది

నాగారం అక్టోబర్11ప్రభాతవార్త : హైదరాబాద్‌లోని బాచుపల్లిలో అతిపెద్ద తయారీ కార్యకలాపాలను నిర్వహిస్తున్న ప్రపంచ ఫార్మాస్యూటికల్ కంపెనీ,డా రెడ్డీస్ లేబరేటరీస్ లిమిటెడ్ కేంద్రం ఇకపై డా.రెడ్డీస్ అని వ్యవహరిస్తారు.వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లోని గ్లోబల్ లైట్‌హౌస్ నెట్‌వర్క్ గుర్తింపును దక్కించుకున్నామని నేడు ప్రకటించింది.ఈ గుర్తింపుతో ఉత్పాదకత,శ్రామిక శక్తితో ఎంగేజ్‌మెంట్, స్థిరత్వం మరియు సప్లయ్ చైన్ స్థితిస్థాపకతపై ప్రభావం చూపేందుకు నాల్గవ పారిశ్రామిక విప్లవం (ఇండస్ట్రీ 4.5 లేదా 4ఐఆర్) సాంకేతికతలను వర్తింపజేయడంలో నాయకత్వం వహిస్తున్న 100మంది తయారీదారుల సంఘంలో జిఎల్ఎన్‌లో ఈ కేంద్రం చేరింది.జిఎల్ఎన్ అనేది మెకిన్సే కంపెనీ సహకారంతో వరల్డ్ ఎకనామిక్ ఫోరం చేపట్టిన ఒక ప్రయత్నం జిఎల్ఎస్‌లో చేరిన పరిశ్రమలు,సప్లయ్ చైన్‌లు స్వతంత్ర నిపుణుల బృందంచే నియమించబడతాయి.

## క్రీడాకారునికి ఆర్ధిక సహాయం

**సంగారెడ్డి,అక్టోబరు 11,ప్రభాతవార్త:** కలకత్తాలో జరిగిన జాతీయస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో బంగారు పతకం సాధించి, ఢిల్లీలో జరిగే అంత ర్జాతీయస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో పాల్గొనేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న హత్నూర మండలం సిరిపురం గ్రామానికి చెందిన మహేష్ గౌడ్‌కు సిరిపురం గ్రామానికి చెందిన గౌరగోని సత్యనారాయణగౌడ్, పది వేల రుపాయలను అందించారు. ఈ సందర్బంగా బంగారు పతకం సాధించిన క్రీడాకారుడు మహేష్‌గౌడ్‌ను సిరిపురం సర్పంచ్ విజయలక్ష్మి, మాజీ సర్పంచ్‌పాల్గొన్నారు.

## విఆర్ఏల ముందస్తు అరెస్టు

**మెదక్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**

రాష్ట్ర వీఆర్ఏల సంఘం పిలుపు మెరకు మంగళవారం భాగ్యనగరంలోని ఇందిరా పార్కు వద్ద ధర్నాకు వెళ్తున్న మండల వీఆర్ఏలను చిన్నశంకరంపేట పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం సోంత పూచికత్తుపై వారిని విడిచి పెట్టారు. వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు గడ్డం మైపాల్, శంకర్, నాగులు, అనిల్,రాజయ్య, వెణు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు సమిష్టిగా కృషి చేయాలి

**- నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి**



మాట్లాడుతున్న కాంగ్రేస్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

**కొడంగల్,అక్టోబర్ 11ప్రభాతవార్త**

కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రేస్ పార్టీ పటిష్టతకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు.మంగళవారం టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి స్వగృహంలో పార్టీ నాయకులు,కార్యకర్తలకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.టీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేయడంతో పాటు గ్రామస్ధాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.కొడంగల్ నియోజకవర్గ అబివృద్ధి రేవంత్‌రెడ్డి హయంలోనే జరిగిందని,ప్రస్తుతం అధికార పార్టీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి చేసింది ఏమిలేదన్నారు. విద్య,వైద్యం, విద్యుత్,సాగు,త్రాగునీరు,రోడ్లు తదితర అభివృద్ధి పనులు రేవంత్‌రెడ్డి హయంలోనే మంజూరీ కావడం జరగిందని గుర్తు చేశారు.రేవంత్‌రెడ్డి మంజూరీ చేయించిన పనులకు టెంకాయలు కొడుతు తామే నిధులు మంజూరీ చేయించినట్లు తెరాసా నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. అనంతరం పలువురు పార్టీ నాయకులను ఆయన సన్మానించారు.ఈ సందర్భంగా కాంగ్రేస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొడంగల్ నయ్యూం, అశ్వాక్, ఆసీఫ్‌కాన్,రాము,తార్యానాయక్ తదితరులున్నారు.

## బిజెపిలో చేరిన వివిధ పార్టీల నాయకులు

**పటాన్‌చెరువు, అక్టోబరు 11, ప్రభాతవార్త:** పటాన్‌చెరువు నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారతీయ జనతాపార్టీలో చేరినట్లు పటాన్‌చెరువు మాజీ శాసన సభ్యులు, బిజెపి రాష్ట్ర నాయకులు నందీశ్వర్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీలో చేరిన నాయకులను కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు నందీశ్వర్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కొత్తకాపు జగన్‌రెడ్డి, బి మహేష్, బి మల్లేష్, సిహెచ్ వెంకటేష్, ఎన్ శ్రీనివాస్, కొల్చారం నగేష్, నారాయణ పాల్గొన్నారు.

## నేటి నుంచి హజ్రత్ షేక్ షాబుద్దీన్ ఉర్సు ఉత్సవాలు

**సంగారెడ్డి, అక్టోబరు 11, ప్రభాతవార్త:** ఈ నెల 12వ తారీఖు నుంచి జహీరాబాద్ మండలంలోని శేఖాపూర్‌లోని హజ్రత్ షేక్ షాబుద్దీన్ 672వ వర్షం ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటి అధ్యక్షులు ఎండి చెస్మద్దీన్ పేర్కొన్నారు. 12వ తేదీన గంధం ఊరేగింపు,రాత్రికి ఖవాలీ కార్యక్రమం ఉంటుందన్నారు. 13న దీపాల కార్యక్రమం, రాత్రికి ఖవాలీ కార్యక్రమం ఉంటుందన్నారు. 14వ తేదీన ఉర్సు ముగింపు కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్ర మం ఉంటుందన్నారు. ఉర్సు ఉత్సవాలకు ఢిల్లీ, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరు కుంటారని, భక్తులకు ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. వర్షం ఉత్సవాలను పురష్కరించుకుని దర్గాను రంగులతో, విద్యుత్ దీపాలతో అలంకరించినట్లు అధ్యక్షులు పేర్కొన్నారు.

## వరికోత మిషన్ల ధరలపై గ్రామ పంచాయతీ తీర్మానం

**కొల్చారం, అక్టోబర్11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొంగోడ్ గ్రామ పంచాయతీలో మంగళవారం ప్రజల సమక్షంలో వరికోత మిషన్ల ధరలను సర్పంచి కుకునూరి మంజుల సత్యనారాయణగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నిర్ణయించడం జరిగింది. చైన్‌మిషన్‌కు గంటలకు రూ.2600, ఫోర్ టైర్ మిషన్‌కు గంటకు రూ.2000, టూ టైర్ మిషన్‌కు గంటకు రూ.1800 ధరలను నిర్ణయించడం జరిగింది. ఈ మేరకు గ్రామ పంచాయితీ తీర్మాణం చేశారు. వరికోత మిషన్ల యజమానులు గ్రామ పంచాయితీ తీర్మానం మేరకు నిర్ణయించిన ధరలనే వసూలు చేయాలని సూచించారు.

## ఆరోగ్యం కోసం పోషకాహారం పొందాడం అవసరం

శామీర్‌పేట అక్టోబర్11,ప్రభాతవార్త : పెద్దలను దృఢంగా మరియు చురుగ్గా ఉంచడంలో సహాయపడటానికి గ్లోబల్ హెల్త్‌కేర్ కంపెనీ అయిన అబోట్ హెచ్ఎంబితో నూతన ఉత్పత్తిని ప్రారంభించినట్లు ప్రకటించింది.ఇది వయస్సు పెరిగే కొద్ది భారతీయులకు మద్దతునిచ్చే కొత్త సూత్రికరణ 10 మంది భారతీయులలో నలుగురు బలహీనమైన కండరాల ఆరోగ్యంతో బాధపడుతున్నారు.ఇది ఆరోగ్యాన్ని అనేక విధాలుగా ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.కండరాల నష్టం అనేది ఎనర్జీ స్థాయిలు మరియు మొబిలిటీని తగ్గిస్తుంది. సరైన పోషకాహారం మరియు వ్యాయామం రెండు కలిసి వయస్సు సంబంధిత కండరాల నష్టాన్ని తిరిగి పొందడంలో అధిక నాణ్యత ప్రోటిన్,కాల్షియం మరియు విటమిన్ డి వంటి 32 కీలక పోషకాలతో రూపొందించడిన కొత్త ఎన్స్యూర్ అనేది సైన్స్ ఆధారిత పోషకాహారం సప్లిమెంట్ ఇది ఇప్పుడు ప్రత్యేకమైన విశిష్టమైన పదార్థాన్ని కలిగి ఉంది.కండరాల నష్టాన్ని నిరోధించడంలో బలం మరియు శక్తిని పునరుద్దిరించడంలో సహాయపడుతుంది.



రాష్ట్ర ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును మంగళవారం కలసిని చేవెళ్ళ మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం (చేవెళ్ళ -ప్రభాతవార్త)

## మునుగోడు ఉప ఎన్నికల్లో నామినేషన్ వేసిన సుధాకర్‌రావు



నామినేషన్ వేస్తున్న సుధాకర్‌రావు

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 11, (ప్రభాతవార్త):**

మునుగోడు ఉప ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర పౌల్ట్రి ఇంటిగ్రేషన్ రైతుల అసోషియేషన్ అధ్యక్షుడు, చౌదరిగూడ మాజి సర్పంచ్ మచ్చ సుధాకర్‌రావు మంగళవారం నామినేషన్ వేశారు. తెలంగాణ రాష్ట్రంలోని పౌల్ట్రి రైతుల సమస్యల సాధనలో ప్రభుత్వం పూర్తిగ విఫలమైందని ఆయన తెలిపారు. ప్రభుత్వ తీరుకు నిరసనగ మునుగోడు ఉప ఎన్నికలలో నామినేషన్ వేసినట్లు ఆయన పెర్కొన్నారు. తనతో పాటు మరో 30మంది రైతులు నామినేషన్ వేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పౌల్ట్రి రైతుల సంఘం అధ్యక్షుడు జాజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కలీమ్, కల్గొండ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ప్రభకర్‌చారి, శ్రీనయ్య, సురేష్, శ్రీనివాస్‌రెడ్డి, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల ముందస్తు అరెస్టు



**తలకొండపల్లి అక్టోబర్11,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల కేంద్రంలో మంగళవారం వీఆర్ఎలను ముందస్తుగా అరెస్టు చేశారు.తలకొండపల్లి ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన విఆర్ఎలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.తమ సమస్యల సాధన కోసం గత కొంత కాలంగా సామూహిక రిలే నిరాహార దీక్షలు చేస్తున్న వీఆర్ఎలు హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడంతో మళ్లీ ఎలాంటి సంఘటనలు జరగకుండా మండలంలోని విఆర్ఎలను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎలు నరసింహ,శేఖర్,శంకరయ్య,మల్లేష్,శ్యామ్,యాదయ్య,ఉన్నారు.

## శ్రీనివాస్‌రావుకు జీనియస్‌బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం



అవార్డు అందుకుంటున్న ఏయూ ప్రొఫెసర్ శ్రీనివాస్‌రావు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంకు చెందిన మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణలు డాక్టర్ మహిపతి శ్రీనివాస్‌రావుకు అరుదైన గౌరవం దక్కింది. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు, ప్రైవేటు రంగంలో వ్యక్తిత్వ వికాసానికి చేస్తున్న కృషిని గుర్తించి ఇంటర్నేషనల్ జీనియస్ బుక్ఆఫ్‌రికార్డ్స్ అధికారులు ఆయనకు అవార్డు అందించారు. హైదరాబాద్‌లోని పుల్లారెడ్డి హైస్కూల్ జరిగిన కార్యక్రమంలో ఇంటర్నేషనల్ జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సౌత్ ఇండియా కోఆర్డినేటర్ లైయన్ డాక్టర్ విజయలక్ష్మి చేతుల మీదుగా శ్రీనివాస్‌రావు అవార్డుతో పాటు ప్రశంసాపత్ర ం అందుకున్నారు. సోమవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం వేడుకల్లో భాగంగా ఆయన మానసిక ఆరోగ్యం పట్ల పెద్దలకు, ఉపాధ్యాయులకు ఒకటే సమయంలో 700 మంది విద్యార్థులకు, 50 మంది అధ్యాపకులకు మానసిక ఆరోగ్యంపై 44 మంది మంది నిపుణులకు అవగాహన కల్పించారు. శ్రీనివాస్‌రావు అందిస్తున్న సేవలను గుర్తించి ఆయనకు ఈఅరుదైన గౌరవం దక్కిందని పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

**తలకొండపల్లి అక్టోబర్ 11,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన మీసాల శ్రీను ఇటివల మరణించడంతో ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్ ద్వారా విషయాన్ని తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,మీసాల మధు,మీసాల పరమేష్,మీసాల మహేష్,బాలు,దప్పు మహేష్,పెంటయ్య,పాల్గొన్నారు.

**చుక్కగుట్ట తండాలో :** మండలంలోని జూలపల్లి గ్రామ పరిధిలోని చుక్కగుట్ట తండాకు చెందిన గోగ్య నాయక్ అనారోగ్యంతో మృతి చెందారు.దీంతో దహన సంస్కారాలకు కోసం గ్రామానికి చెందిన విజయ కుమార్ రెడ్డి 3వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు.

## పెళ్ళి చేసుకుంటానని మోసగించిన యువకుడిపై ఫిర్యాదు

**దోమ.అక్టోబర్ 11 ప్రబాతవార్త :**


పెళ్ళి చేసుకుంటానని మోసగించిన యువకునిపై యువతి పోలిసులకు ఫిర్యాదు చేసిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని అయినాపూర్ గ్రామంలో జరిగింది.దోమ ఎస్ఐ విశ్వజన్ తెలిపిన వివరాల ప్రకారం... దోమ మండలం దాదాపూర్ గ్రామానికి చెందిన కావలి రామక్రిష్ణ ఆర్మి జవానుగా పని చేస్తున్న యువకుడు,దోమ మండలం అయినాపూర్ గ్రామానికి చెందిన అమ్మాయితో గత సంవత్సరం ఏప్రిల్,2021 నుండి పేస్‌బుక్‌లో పరిచయం చేసుకున్నారు.అప్పటి నుండి వీరి పరిచయం చాటింగ్‌ల ద్వారా ఫోన్‌కాల్స్‌తో మాట్లాడుకొని,ఇద్దరు వివాహం చేసుకునే వరకు వెళ్ళింది.గత వారం రోజులుగా తన గ్రామానికి వచ్చి పెళ్ళి చేసుకుంటానని శారీరకంగా మోసం చేశాడని బాధితురాలు పోలిసులకు ఫిర్యాదు చేసింది.పెళ్ళి విషయంపై ఎప్పుడు మాట్లాడదామని ఆమె కోరగా,రామక్రిష్ణ పెళ్ళి చేసుకోనని నిరాకరించాడు.దింతో మంగళవారం యువతి దోమ పోలిసులను ఆశ్రయించింది.ఈ విషయంపై విచారణ జరిపి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సదరం ధృవీకరణ పత్రాలకు తేదీల కేటాయింపు

**కొల్చారం, అక్టోబర్11 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వికలాంగులను గుర్తించి అర్హత గల వారికి సదరం ధృవీకరణ పత్రము పొందుటకు గాను అక్టోబర్, నవంబర్, డిసెంబర్-2022 మాసములకు సంబంధించిన తేదీలను మీసేవ/ఈసేవ కేంద్రాలకు కేటాయించడం జరిగిం దని ఎంపీడీవో ప్రవీణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాజరు కాగోరు దివ్యాంగులు తమ దగ్గరలో ఉన్న మీసేవ/ఈసేవ కేంద్రం నందు ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకొని రసీదులో కేటాయింబడిన రోజున ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటలకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు కాని వారు సదరం క్యాంప్‌కు హాజరు కావాల్సి న అవ సరం లేదని తెలిపారు. మీసేవ రశీదు, ఫోటో, ఆధార్ జిరాక్స్, సంబంధిత మెడికల్ రిపోర్ట్స్ తీసుకుని రావాలన్నారు.

# సమాచారం ఇవ్వొద్దు.. మోసపోవద్దు..!





**రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు**

**బ్యాంక్ వివరాలు ఎవరికి చెప్పొద్దు**

**అత్యాశకు పోతే ఉన్న నగదు మాయం**

హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త: సార్ మేము బ్యాంకు నుండి మాట్లాడుతున్నాం మీ డెబిట్ కార్డు కాల పరిమితి ముగిసింది. కార్డు నెంబర్, పిన్ నెంబర్ మాకు చెప్తే దానిని పొడిగిస్తాం.అంటూ వాటిని సేకరించి నిమిషాల వ్యవధిలో కార్డు నుండి వేలాది రూపాయలను స్వాహా చేస్తున్నారు. మరికొందరు మీపాన్ నెంబర్‌ను అప్‌డేట్ చేస్తాం.ఆర్‌బిఐ ఉత్తర్వులు మేరకు తప్పకుండా చేయించుకోవాలి మీకార్డు వివరాలు ఇవ్వండని కొందరు, విదేశాల్లో మీ పిల్లలు విద్యాభ్యాసం చేస్తున్నారు కదా.మాట్రస్ట్ తరపున అలాంటి వారికి సహాయం చేస్తున్నాం, మీబ్యాంక్ ఖాతా వివరాలు ఇవ్వండి అంటూ ఖాతా నుండి డబ్బులు డ్రా చేస్తున్నారు. అంతే కాకుండా మీఖాతాలో ఎక్కువ డబ్బు ఉంది కదా. అలాంటి ఖాతాలను బ్లాక్ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందంటూ మరికొందరు. మీకు విదేశీ లాటరీ తగిలింది లక్షల్లో డబ్బులు వస్తాయి. మినిమం లక్షరూపాయలు వేయండంటూ ఇంకొందరు ఇలా సామాన్యులను ప్రతిరోజూ ఏదో ఒక ప్రాంతంలో మోసగిస్తునే ఉన్నారు. కొందరు అత్యాశకు పోయి డబ్బును చేతులారా చేజార్చుకుంటుండగా మరికొందరు అవగాహన లేక సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోతున్నారు. ప్రతిరోజు రకరకాల నేరస్తులను చూసే ఓఎస్ఐ స్వయంగా బ్యాంకు ఖాతా వివరాలు గుర్తు తెలియని కొందరు ఫోన్‌చేస్తే అందించగా ఖాతా నుండి 50వేల వరకూ ఖాళీ అయ్యాయి. బడా బాబులు కొందరు బ్యాంకులను మోసగిస్తున్నా కొందరు సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగిస్తూ బ్యాంక్ ఖాతాలు, ఏటీఎం కార్డుల నుండి సొమ్ము కాజేస్తున్నారు.

**ఈమెయిల్స్‌ద్వారా..** వ్యాపారస్తులు, మహిళలను లక్ష్యంగా చేసుకుంటున్న సైబర్ నేరగాళ్లు కోటి రెండుకోట్ల రూపాయల వార్షిక టర్నోవర్ ఉన్న కంపెనీల వివరాలు సేకరిస్తున్నారు. కంపెనీ తయారు చేసే ఉత్పత్తుల గురించి తెలుసుకొని తమకు పెద్ద ఎత్తున సరుకు కావాలంటూ ఈమెయిల్స్ పంపిస్తున్నారు. విదేశాల వినియోగదారులుగా పరిచయం చేసుకుంటున్నారు. ఆర్డర్ కావాలంటే కాషన్ డిపాజిట్ నిబంధనలు పెట్టి లక్షలు కొల్లగొడుతున్నారు. ఈఏడాది మూడు కమిషనరేట్ల పరిధిలో పది కంపెనీల నుండి సుమారు ఇరవై లక్షల రూపాయలు వసూలు చేశారు.

**ఈ జాగ్రత్తలు అవసరం..** మీ ఈ మెయిల్‌కు వచ్చే లింకుల ద్వారా బ్యాంకు వెబ్‌సైట్‌లలోకి వెళ్ళొద్దు. మొబైల్ ఫోన్, కంప్యూటర్ ఆర్థిక లావాదేవీలు హాక్‌కాకుండా యాంటీవైరస్ ఇన్‌స్టాల్ చేసుకోవాలి. పబ్లిక్ వైఫై ఉపయోగిస్తూ ఆర్థిక లావాదేవీలు చేయకపోవడం మంచిది. వెబ్‌సైట్‌లు హెచ్‌టీటీపీఎస్‌తో మొదలవుతున్నాయా లేదా గమనించాలి. అనుమానం వస్తే వెంటనే బ్యాంకుకు ఫోన్‌చేసి వాకబ్ చేయాలి. ఏదైనా మెయిల్‌ను పొరపాటున క్లిక్ చేస్తే వెంటనే ఆవిషయాన్ని బ్యాంక్ అధికారులకు చెప్పి ఖాతాకు సంబంధించిన లావాదేవీలు స్థంభింపచేయాలి.

# అర్హులందరికి ఆసరా పింఛన్లు

**- డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్**



**సికింద్రాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** సికింద్రాబాద్ పరిధిలో అర్హులైన వారి కి ఆసరా పింఛన్‌లు అం దించేందుకు ఏర్పాట్లు జరుపుతామని డిప్యూటీ స్పీ కర్ పద్మారావు గౌడ్ తెలి పారు. సీతాఫల్ మం డిలోని క్యాంపు కార్యాల యంలో మెట్టుగూడ డివి జన్‌కు సంబందించిన ఆస రా పింఛన్ లబ్దిదారుల కు పత్రాలను అందజేశా రు. అనంతరం క్యాంపు కార్యాలయంలో సీతాఫల్‌మండి, తార్నాక డివిజన్‌లకు సంబందించిన ఆసరా పింఛన్ పత్రాల ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యాక్రమంలో కార్పొరేటర్ సునీత, అధికారులు, నేతలు పాల్గొన్నారు.

# కాసులు కురిపిస్తున్న కొత్త కనెక్షన్లు


**నగర శివార్లలో జోరుగా సాగుతున్న అవినీతి దందా**

**డిటిఆర్, ప్యానల్ బోర్డులకు అధిక మొత్తంలో వసూళ్లు**

**చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్న ఉన్నతాధికారులు**

**అడిగినంత చెల్లించలేక వినియోగదారుల గగ్గోలు**





హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త: కొత్తవిద్యుత్ కనెక్షన్లు, లైన్లు అపార్టుమెంట్లకు ప్యానల్‌బోర్డులు, డీటీఆర్‌ల మంజూరు విద్యుత్ అధికారులకు కాసుల వర్షం కురిపిస్తుంది. గ్రేటర్ పరిధిలో కొత్త వెంచర్లు,బహుళ అంతస్తుల నిర్మాణాలు, వాణిజ్య సముదాయాలు, అధికంగా ఉన్న కొండాపూర్, గచ్చిబౌలి, మియాపూర్, కూకట్‌పల్లి ,మేడ్చల్ డివిజన్లలో కొత్తకనెక్షన్లకు అక్రమ వసూళ్ళ జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. శివారు ప్రాంతాల్లోని ఆయా డివిజన్‌ల పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకోవడం, రోజుకో కొత్తవెంచర్ వెలుస్తుండటం, గేటెడ్ కమ్యూనిటీ హాల్స్, విలాసవంతమైన విల్లాలు బహుళ అంతస్థుల భవనాలు, వ్యాపార సముదా యాలు వెలుస్తుండటం ఇక్కడి అధికారులకు కాసులవర్షం కురుస్తుంది. కొత్తలైన్లకు సంబంధించిన వర్క్ ఎస్టిమేషన్ మొదలుకొని బహుళఅంతస్తులు ప్యానల్ బోర్డులు, డీటీఆర్ మీటర్లు జారీ వరకు ఇలా ప్రతి పనిలోనూ ఇంజనీర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ముఖ్యంగా గచ్చిబౌలి, కొండాపూర్ ప్రాంతాల్లో చాలా వివాదాలు ఉన్నాయి. ఇక్కడ చేపట్టే కొత్త నిర్మాణాలకు ఎలాంటి కనెక్షన్లు మంజూరు చేయకూడదని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఆదేశాలు జారీ చేసింది. కానీ క్షేత్ర స్థాయిలో అధికారులు ఇవేవీ పట్టించుకోవడం లేదు. అడిగినంత ముట్టచెప్పితే చాలు మీటర్లే కాదు ఏకంగా డిస్ట్రీబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, ప్యానల్ బోర్డులు మంజూరు చేస్తున్నారు. ఒక్కో కనెక్షన్‌కు బహుళ అంతస్థుల నిర్మాణాన్ని బట్టి ధరలు నిర్ణయిస్తు న్నారు. అదేమంటే పోస్టింగ్ కోసం తాముకూడా భారీగా చెల్లించాల్సి వచ్చిందని పెట్టిన ఖర్చులు తిరిగి సంపాదించుకోవాలంటే అడిగినంత ఇవ్వక తప్పదని స్వయంగా ఇంజనీర్లే స్పష్టం చేయడం విశేషం.

**కాంట్రాక్టర్లు వాళ్ల మనుషులే..** విద్యుత్‌శాఖలో అవినీతిని రూపుమాపేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇంజనీర్ల వేతనాలను భారీగా పెంచింది. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఏఉద్యోగికి ఇవ్వనంత విద్యుత్ ఉద్యోగులకు చెల్లిస్తుంది. రూ,లక్షల్లో వేతనం వస్తున్నా అవి చాలవంటూ ఇంజనీర్లు అక్రమ సంపాదనకు అడ్డదారులు తొక్కుతు న్నారు. కేవలం కొత్త కనెక్షన్లు మంజూరులోనే కాదు వర్క్ ఎస్టిమేషన్, టెండర్ల కేటాయింపులోనూ భారీగా చేతివాటం ప్రదర్శిస్తు న్నారు. బంధువులు, ఇతరులను బినామీలుగ పెట్టుకుని కాంట్రాక్ట్ వర్క్‌లు దక్కించుకుంటున్నారు. ఇదే అశంపై ఇటీవల పలువురు కాంట్రాక్టర్లు ఆందోళనకు కూడా దిగారు. ఇటీవల జరుగుతున్న అక్రమ వసూళ్లపై వినియోగదారులు ఏసిబిని ఆశ్రయిస్తున్నారు. కొందరు అధికారుల్లో మార్పురావడంలేదని పేర్కొంటున్నారు.

# భారత్ జోడో యాత్రను విజయవంతం చేయండి



**సమావేశంలో పాల్గొన్న టిపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు,మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్,చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ వెంకటేష్**

చార్మినార్,అక్టోబరు 11 ప్రభాతవార్త : దేశాన్ని ఐక్యం చేయటానికి కాంగ్రెస్ అధినేత ఎంపి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ కె.వెంకటేష్ పిలుపునిచ్చారు. భారత జోడో పాదయాత్ర ఈ నెల 23వ తేదీన తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేవిస్తుందని,అక్టోబరు నెల 31న చార్మినార్ వద్దకు చేరుకునే నేపధ్యంలో టిపిసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్ అధ్యక్షతన మంగళవారం గాంధీభవన్‌లో హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చార్మినార్ వద్దకు వస్తున్న సందర్భంగా పాతబస్తీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఘన స్వాగతం పలికి యా త్రను విజయ వంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో పాతబస్తీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలి

చిక్కడపల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త: కార్యకర్తలు నాయకులు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ముషీరాబాద్ ఎమెల్యే ముఠాగోపాల్ అన్నారు. స్థానిక ఫార్సీగుట్టలో టిఆర్ఎస్ సీనియర్ నేత సోమసుందరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని టిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా తో కలిసి ప్రారంభించారు.

# పద్మఅవార్డుకు వంశీ రామరాజు అర్హులు

**ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు**



**డాక్టర్ వంశీ రామరాజుకు 'ఘంటసాల సేవా శిరోమణి పురస్కారం ప్రదానం చేసిన దృశ్యం**

చిక్కడపల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త: 50 సంవత్సరాలు ఒక సాంస్కృతిక సంస్థను నిరాటకంగా నడపడమే కాక వికలాంగుల ఆశ్రయం స్థాపించి వందల మంది అనాధ పిల్లలకు ఆశ్రయం ఇచ్చి వారికి విద్యనేర్పి ఉపాధి కల్పించిన వంశీ ఇంటర్నేషనల్ అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు పద్మఅవార్డుకు అర్హులని ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు అన్నారు. వంశీ ఇంటర్నేషనల్ అభినందనలతో సుజారమణ కల్చరల్ అకాడమి సద్గురు ఘంటసాల జయంతి సందర్భంగా కళాబ్రహ్మ, శిరోమణి డాక్టర్ వంశీ రామరాజుకు 'ఘంటసాల సేవా శిరోమణి పురస్కారం' ప్రదానోత్సవ కార్యక్రమం మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. 366 రోజుల ఘంటసాల స్వరరాగ మహాయాగ నిర్వహించడంతోపాటు ఎంతో మంది గాయనీ గాయకులకు, కళాకారులకు పురస్కారాలను అందించి చరిత్ర సృష్టించిన వ్యక్తి వంశీ రామరాజు అని వక్తలు కీర్తించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రేలంగి నరసింహారావు ఈ పురస్కారాన్ని వంశీ రామరాజుకు అందించి గౌరవించారు. ప్రత్యేక అతిథులుగా మేడిది సుబ్బయ్య ట్రస్ట్ అధినేత ఎం.వి.రావు, నిర్వాహక సంస్థ అధ్యక్ష,కార్యదర్శులు పి.వి.రమణారావు, సుజారమణ, వంశీ అధ్యక్షురాలు డాక్టర్ తెన్నేటి సుధాదేవి, మేనేజింగ్ ట్రస్టీ సుంకరపల్లి శైలజతదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'హిమగిరి సొగసులు-మురిపించను మనసులు' పేరుతో సినీ సంగీత విభావరిలోగాయనీ గాయకులు బాలకామేశ్వరరావు, ఎస్.మురళీధర్, అర్చన వెంకటేశ్వరరావు, భైరి శ్రీనివాస్, నాగరాజారావు, జి.శ్రీనివాస్, శివరామకృష్ణ, కె.వి.రావు, రవిశంకర్ ఠాగూర్, సిహెచ్.మూర్తి, గంటి రామకృష్ణ, వి.లింబాద్రి, పాండురంగప్రసాద్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస రావు, శ్యామల, రాజ్యలక్ష్మి, సత్యదీప్తి, లక్ష్మీభారతి, సాయిపావని, వాణిమాల, గంటి శైలజ, అరుణ, సావిత్రి ప్రభాకర్, సుజన తదితరులు అద్భుతంగా గానం చేశారు. తెలుగు విశ్వవిద్యాలయం సంగీత శాఖలో వంశీ-ఘంటసాల స్వర్ణపతకం రెండున్నర లక్షలతో ఉత్తమ సంగీత విద్యార్థికి ప్రతియేట బహుకరించే విధంగా ఏర్పాటుచేయడం, ఘంటసాలకు గుడికట్టి నిత్య ఆరాధన కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. వంశీ రామరాజు మాట్లాడుతూ ఘంటసాల స్వరరాగ మహాయాగం గిన్నీస్ బుక్‌లో నమోదు కావాల్సిన అపురూప కార్యక్రమం అని, వారే తెలుసుకుని రావాలన్నారు.

# ములాయంసింగ్ యాదవ్‌కు భారతరత్న ఇవ్వాలి

**తెలంగాణ యాదవ సంఘాల ఐక్య వేదిక డిమాండ్**



**ములాయం చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న వర్రె వెంకటేశ్వర్లు, చక్రధర్‌యాదవ్, కృష్ణయాదవ్, మహేష్‌యాదవ్**

హైదరాబాద్, అక్టోబరు 11,ప్రభాతవార్త: సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయంసింగ్ యాదవ్ మరణం దేశంలోని బడుగు బలహీనవర్గాలకు తీరనిలోటని కేంద్ర ప్రభుత్వం ఆయనకు భారత్న రత్న ఇచ్చి గౌరవించి .. పార్లమెంట్‌లో ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించాలని తెలంగాణ యాదవ్ సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో ఆర్టీఐ మాజీ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు, యాదవ్ మహాసభ అధ్యక్షులు చక్రధర్‌యాదవ్ టిజివో గ్రేటర్ అధ్యక్షులు ఎంబి.కృష్ణయాదవ్, తదితరులు హాజరై ములాయంచిత్రపటానికి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ములాయంసింగ్ యాదవ్ కేంద్రమం త్రిగా.. 3సార్లు యూపి ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. ఆయన హయాంతో బడుగు బలహీనవర్గాల ఎన్నో అవకాశాలను కల్పించారన్నారు. ఈకార్యక్రమంలో యాదవ మహాసభ నాయకులు నందకిశోర్ యాదవ్, హైకోర్టు న్యాయవాది బిక్షపతి యాదవ్, విద్యావంతుల ఫోరం నాయకులు వెంకట్‌యాదవ్, సోమాజిగూడ మాజీ కార్పొరేటర్ మహేష్‌యాదవ్ పాల్గొన్నారు.

## పాతబస్తీలో ఘనంగా మహర్షి వాల్మీకి శోభయాత్ర



**కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పాశం సురేందర్,బిజెపి నాయకులు ఎం.కుమార్**

చార్మినార్, అక్టోబరు 11 ప్రభాతవార్త : పాతబస్తీ మహర్షి వాల్మీకి నగర్‌లో సుల్తాన్‌షాహి వాల్మీక్ సమాజ్ ఆధ్వర్యంలో వైభవంగా వాల్మీకి జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. వివిధ ప్రాంతాలలో వాల్మీకి శోభా యాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వాల్మీకి సమాజ్ చైర్మన్ రవీంద్ర చౌదరీ,మాజీ కార్పొరేటర్ పాశం సురేందర్, గోల్కొండ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎం.కుమార్,వాల్మీకి మందిరం మాజీ అధ్యక్షులు దేవేందర్‌సింగ్ రాణా,ప్రతినిధులు ఆశిష్ దౌల్‌గాష్,కులదీప్ పర్చ, సిద్దేశ్వర్‌సింగ్, విజయ్ మంగ్‌వానా,వివేక్ బిడ్లా పాల్గొన్నారు.

**గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో**

# 3.5 కోట్ల నగదు స్వాధీనం



**పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు**

ధర్నాచౌక్, అక్టోబర్ 11, ప్రభాతవార్త: గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హోటల్ మారియట్ వద్ద 3.5 కోట్ల నగదును గాంధీనగర్ పోలీసులు, నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఉదయం విశ్వసనీయ సమాచారం మేరకు గాంధీనగర్ పోలీసులు, నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో జరిపిన తనిఖీలలో రెండు కార్లలో ఈ నగదు పట్టుబడింది. సాయికుమార్‌రెడ్డి, గండె మహేష్, మహేందర్, అనూప్‌రెడ్డి, భరత్, సందీప్ కుమార్ అదుపులోకి తీసుకుని విచారించగా వారు నగదుకు సంబంధించి ఎటువంటి ఆధారాలు చూపలేకపోయారు. పోలీసులు నగదుతో పాటు రెండు కార్లను, ఏడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని ఐపీసీ 102 ప్రకారం కేసు విచారిస్తున్నామని, వారు ఎటువంటి ఆధారాలు, పత్రాలు చూపకపోతే తదుపరి విచారణ కోసం నగదును ఆదాయపన్నుశాఖ వారికి అందచేస్తామని గాంధీనగర్ సీఐ మోహన్‌కుమార్ తెలిపారు.

## డ్రంకెన్‌డ్రైవ్ కేసులో ఒకరికి జైలు, 5గురికి జరిమానా

చిక్కడపల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త: డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన ఒక వ్యక్తికి ఐదు రోజుల జైలు శిక్షణ మరో 5 గురికి జరిమానాలు విధించారు. నగరంలోని మహంకాళి ట్రాఫిక్ పిఎస్‌తో పాటు రెండవసారి చిక్కడపల్లి పరిధిలో పట్టుబడిన ఒక వ్యక్తికి 5రోజుల జైలుశిక్షతో పాటు రూ.3,300 జరిమానాను న్యాయమూర్తి విధిస్తూ తీర్పునిచ్చినటు చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాను నాయక్ వివరించారు. వీరితో మరో ఐదు మందికి రూ.2100 జరిమానా విధించారు.

**ఫ్రీలెఫ్ట్‌కు అడ్డుగా ఉన్నా, అక్రమపార్కింగ్, స్టాప్‌లైన్ దాటిచే ఫైన్**

ప్రధానరహదారితో పాటు ముఖ్య కూడళ్ళ వద్ద వాహనదారులు ఎడమవైపుకు వెళ్ళకుండా ఫ్రీలెఫ్ట్‌ను అడ్డుకుంటూ వాహనదారులు తమ వాహనాలు ఆపినా, రోడ్లపై అక్రమ పార్కింగ్ చేసినా, స్టాప్‌లైన్ (జీబ్రాలైన్)పైకి వచ్చినా జరిమానాలు విధించడం జరుగుతుందని నానునాయక్ హెచ్చరించారు. అప్పర్ ట్యాంక్‌బండ్‌పై వాహనాల వేగాన్ని మరింత నియంత్రించి ప్రమాదాలను నివారించాలనే సంకల్పంతో త్వరలో లేబర్‌స్పీడ్‌గన్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు. లిమిట్‌కు మించి స్పీడ్‌తో ట్యాంక్‌బండ్‌పై వెడుతున్న వాహనచోధకులు స్పీడ్‌ను లేజర్‌స్పీడ్‌గన్ పసిగట్టి ఫోటోతో సహా సదరు వ్యక్తులకు పంపించడం జరుగుతుందని వివరించారు.

## ఆలయాల్లో హుండీలు పగులగొట్టి చోరీ

సరూర్‌నగర్, అక్టోబర్ 11 ప్రభాతవార్త: దేవాలయాల్లోని హుండీలను పగులగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన నగర శివార్లలోని మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రచారం బడంగ్‌పేట్ వెంకటాద్రినగర్ కాలనీ రోడ్డులో ఉన్న పోచమ్మ, మైసమ్మ అమ్మవార్ల ఆలయంలోకి సోమవారం రాత్రి ప్రవేశించిన గుర్తు తెలియని నిందితులు అక్కడి హుండీని బద్దలు కొట్టి అందులోని రూ. 25 వేల నగదును అపహరించుకొని పారిపోయారు. అదే విధంగా బడంగ్‌పేట్‌లోని బాలాజీనగర్ కాలనీ పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో సైతం దుండగులు హుండీని పగులగొట్టి చోరీ చేశారు. ఈ మేరకు ఫిర్యాదులు అందడంతో మీర్‌పేట్ పోలీసులు కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**మైనర్ బాలికను వేధించిన కేసులో**

## యువకునికి మూడు సంవత్సరాల జైలుశిక్ష

సరూర్‌నగర్, అక్టోబర్ 11 ప్రభాతవార్త: ప్రేమ పేరుతో మైనర్ బాలికను వేధింపులకు గురి చేసిన కేసులో ఓ యువకునికి కోర్టు మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ.20 వేల జరిమానా విధించింది. కేసుకు సంబంధించిన వివరాల్లోకి వెళ్తే.. బాలాపూర్‌కు చెందిన ప్రైవేటు ఉపాధ్యాయుడు యాచారం రమేష్ (23) అదే ప్రాంతానికి చెందిన ఓ పదిహేడేళ్ల అమ్మాయిని 2017లో ప్రేమ, పెళ్ళి పేరుతో వేధించాడు. ప్రేమించకుంటే చనిపోతానని కూడా బెదిరించాడు. దీంతో ఫిర్యాదు అందడంతో పోక్సో చట్టం కింద కేసును నమోదు చేసుకున్న మీర్‌పేట్ పోలీసులు నిందితుని అప్పట్లో అరెస్టు చేశారు. పోలీసులు కోర్టుకు సరైన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టడంతో కోర్టు నిందితునికి మూడు సంవత్సరాల జైలుశిక్ష, రూ.20 వేల జరిమాన విధిస్తూ తీర్పును వెలువరించింది.

## అనుమానాస్పదస్థితిలో ప్రైవేటు ఉద్యోగి మృతి



గచ్చిబౌలి, అక్టోబరు 11 ప్రభాతవార్త : అనుమానాస్పద స్థితిలో ఓ ప్రైవేటు ఉద్యోగి మృతిచెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వారణాసి మతన్‌పురి కాలనీకి చెందిన అశోక్‌కుమార్(39) రెండు వారాల క్రితం బ్రతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చాడు. గచ్చిబౌలిలోని టాటా టెలికాంలో పనిచేస్తూ కొత్తగూడలో ఉన్న ప్రియదర్శిని మెన్స్ హాస్టల్‌లో నివాసం ఉంటున్నాడు. గత సోమవారం ఉదయం 9 గంటలకు ఆరోగ్యం బాగోలేదని తాను పనిచేస్తున్న సంస్థకు తెలియజేశాడు. కడుపునొప్పితో బాధపడుతుండగా, తోటి స్నేహితులు అశోక్‌కుమార్‌ను కొండాపూర్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మ ృతిచెందాడు. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు అశోక్‌కుమార్ తండ్రి నాతున్ ప్రసాద్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# ప్రమాదాల నివారణకు చర్యలేవి..?

**నిత్యం సిఎం ప్రయాణించే మార్గంలో ఇంత నిర్లక్ష్యమా..?**

**బేగంపేట ఫ్లై ఓవర్ వద్ద నిత్యం ప్రమాదాలు ● సూచిక బోర్డులు ఏర్పాటు చేయక పోవడమే ప్రమాదాలకు కారణం**



**బేగంపేట లో ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతం**

బేగంపేట అక్టోబరు 11, ప్రభాతవార్త : అక్కడ నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.ఈ ప్రమాదాలలో కొందరు తీవ్ర గాయాల పాలవుతుండగా, మరి కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. అయినా అధికారులు మాత్రం ఇక్కడ ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇప్పటికే ఈ ప్రాంతంలో ఎంతో మంది ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. అయితే ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరిగిన సమయంలో హడావిడి చేస్తున్నారు తప్ప ప్రమాదాల నివారణకు శాశ్వత నివారణ చర్యలు చేపట్టడం లో సంబంధిత శాఖల అధికారులు ఘోరంగా వైఫల్యం చెందారని ప్రజలు విమర్శిస్తున్నారు.

**ప్రమాదాలకు కారణం..** ఇక్కడ ప్రమాదాలు జరగడానికి ప్రధాన కారణం బేగంపేట ఫ్లై ఓవర్ పైన పంజాగుట్ట వైపు నుంచి వాహన దారులు వేగంగా ప్రయాణించడం ఒక కారణం కాగా ఫ్లై ఓవర్ దిగే ప్రాంతంలో ఫతేనగర్ లింక్ రోడ్డు నుంచి వచ్చే వాహనాలను గుర్తించలేకపోవడం మరో కారణం. ఫ్లై ఓవర్ దిగే వాహనదారులు, ఫతేనగర్ నుంచి వచ్చే వాహనదారులు ఇరువురు వేగంతో ప్రయాణించడం, రెండు ప్రాంతాల నుంచి వస్తున్న వాహనాలు ఒకే రోడ్డు పైకి చేరుకునే క్రమంలో వేగాన్ని నియంత్రించలేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.ఈ రెండు రోడ్లు కలిసే చోట నే సిటీ బస్సుల బస్టాప్ కూడా ఉంది. ఈ క్రమంలో ఫ్లై ఓవర్ నుంచి వస్తున్న బస్సులు ఫ్లై ఓవర్ దిగిన వెంటనే ఎడమ పక్కగా వస్తుంటాయి.ఈ క్రమంలో ఫతేనగర్ నుంచి వస్తున్న వాహనాలు ఢీకొని ప్రమాదాలు చోటు జరుగుతున్నాయి. ఈ రెండు రోడ్లపై నుంచి వచ్చే వారికి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ముందు ఉన్న యూటర్న్ తీసుకునే క్రమంలో ఒక్క సారిగా వాహనాలు కుడి పక్కకు వెళ్లే ప్రయత్నంలో కూడా వాహన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ మార్గంలో నిత్యం ముఖ్యమంత్రి, గవర్నర్, మంత్రులు ప్రయాణిస్తుంటారు. ఇలాంటి మార్గంలో ప్రమాదాలు చోటు చేసుకుంటుండటం ప్రజలను తీవ్ర భయాం దోళణలకు గురి చేస్తున్నాయి.వారు ప్రయాణించే మార్గంలోనే అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు బేగంపేట ఫ్లై ఓవర్,ఫతేనగర్ లింక్ రోడ్డు కలిసే ప్రాంతంలో ప్రమాదాల నివారణకు సంబంధించిన సూచికల బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు కృషి చేయాల్సిన అవస రం ఎంతైనా ఉందని ప్రజలు,వాహన దారులు కోరుతున్నారు.

## ఈడీ దాడులు చేసిన మాధవరెడ్డి ఇంట్లో చోరీ

**రూ. 5 లక్షల నగదు అపహరణ**

కంటోన్మెంట్, అక్టోబర్ 11 ప్రభాతవార్త : క్యాసినో కేసులో ఈడీ దాడులు చేసిన మాధవరెడ్డి నివాసంలో చోరీ జరిగింది. పోలీసుల కథనం ప్రకారం కంసారిబజార్ ఆర్యసమాజ్ వద్ద నివాసం ఉంటున్న మాధవరెడ్డి నివాసంలో దొంగలుపడి రూ. 5లక్షలు దొంగిలించారు. ఈ మేరకు మాధవరెడ్డి భార్య సంధ్య బోయిన్‌పల్లి పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కిడ్నాప్ నిందితుడు లంక మురళీ కృష్ణ అరెస్ట్



ఎల్‌బినగర్, అక్టోబరు 11 ప్రభాతవార్త: కిడ్నాప్ వ్యవహారంలో నిందితుడుగా ఉన్న బడంగ్ పేట్‌కు చెందిన లంక మురళీకృష్ణ(52)ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంఘటన పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది ఇన్స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. ఆగస్టు నెలలో లంక సుబ్రహ్మణ్యం అనే యువకుడ్ని కిడ్నాప్ చేసిన వ్యవహారంలో లంక మురళీకృష్ణ కూడా నిందితుడిగా ఉన్నాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అతని గురించి చాలా రోజులుగా గాలిస్తున్నప్పటికి కూడా దిరకలేదు. మంగళవారం ఉదయం 10 గంటలకు మురళీకృష్ణ దొరకడంతో అతన్ని అరెస్టుచేసి రిమాండుకు తరలించినట్లు ఇన్స్‌పెక్టర్ తెలిపారు.

## జలమండలి జిఎం సతీస్‌కుమార్‌కు వినతి

**అఫ్జల్‌గంజ్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** జాంబాగ్ డివిజన్ పరిధిలోని వాటర్‌వర్క్స్ సమస్యల ను పరిష్కరించాలని కోరుతూ జలమండలి జనరల్ మేనేజర్ సంతోష్‌కుమార్, డిజిఎం జగదీష్ ను కలిసి వినతిపత్రం సమర్పించినట్లు జాంబాగ్ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు మీసాల క్రాంతి తెలిపారు. ఈ మేరకు వాటర్‌వర్క్స్‌లోని ప్రజా సమస్యల ను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామి ఇచ్చినట్లు తెలిపారు.

## ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలి
### - సర్పంచ్ సంధ్యా భాస్కర్‌రెడ్డి



పూడూరు మండలం సోమన్‌గుర్తి గ్రామంలో రోగుల వైద్యులు తదితరులు

**పూడూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :**
ఆరోగ్యంపట్ల ప్రతిఒక్కరు జాగ్రత్త వహించాలని సర్పంచ్ సంధ్యా భాస్కర్‌రెడ్డి సూచించారు. నేషనల్ ఆయుష్ మిషన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ విభాగం వారి దత్తత గ్రామం పూడూరు మండలం పరిధిలోని సోమన్‌గుర్తిలో మంగళవారం ఆయుష్ గ్రామ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎలాంటి వాధులు ప్రభలకుండా ఆరోగ్యంపట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో చూయించుకున్న రోగులకు ఉచితంగా చికిత్సలు చేయడం, ఆయుర్వేదిక్ మందులను అందజేయడంతోపాటు గర్భిణీ స్త్రీలు, విద్యార్థులకు యోగా ద్వారా ఆరోగ్యవంతులుగా ఉండే విధానం, ఆహారపు అలవాట్ల పట్ల అవగాహన కల్పించడం అభినందనీయమని వివరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు భాస్కర్‌రెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ వెంకటేష్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సులోచన, డాక్టర్ పద్మప్రియ, క్యాంపు ఇంచార్జీ డాక్టర్ గాయత్రీ, డాక్టర్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, శంకరయ్య, సురేష్, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్లా, ప్రధానోపాధ్యాయులు అంజిలయ్య, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో విఆర్‌ఏల బతుకులు ఆగమాగం
### -మండల విఆర్‌ఏల అధ్యక్షుడు రమేష్


పెద్దేముల్‌లో బిక్షాటన చేస్తున్న విఆర్‌ఏలు

**పెద్దేముల్, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
కోరి తెచ్చుకున్న తెలంగాణలో విఆర్‌ఏల బతుకులు ఆగమాగం అయినాయని మండల విఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు రమేష్ ఆందోళన వ్యక్తంచేశారు. పెద్దేముల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు విఆర్‌ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారానికి 79 రోజులకు చేరుకున్న ప్రభుత్వం స్పందించక పోవడంతో విఆర్‌ఏలు బిక్షాటన చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విఆర్‌ఏలకు సిఎం కేసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా నిర్లక్షంగా వ్యవహరిస్తు నియంతృత్వ దోరణికి పాల్పడుతుందని మండిపడ్డారు. విఆర్‌ఏలు చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ భారమై ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. విఆర్‌ఏల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకటయ్య, కార్యదర్శి శ్రీనివాస్, సహ కార్యదర్శి సమీర్, విఆర్‌ఏలు బాలయ్య, అంజిలయ్య, రాములు, అనిత, రాధ, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందుండాలి


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఐ వేణు.

**తాండూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త :**
ఆడపిల్లలు అన్నిరంగాలలో ముందుండాలని తాండూరు పట్టణ ఎస్ఐ వేణుగౌడ్ అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ హైస్కూల్‌లో చైల్డ్‌లైన్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఐ వేణుగౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆడపిల్లలు అన్నిరంగాలలో ముందుండాలని అన్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించే దిశలో ప్రయత్నించాలని తెలిపారు. ప్రభుత్వం బాలికల చదువు కొరకు అందించే సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడ ఆడపిల్లల పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. బాల్యవివాహాలను వ్యతిరేకించాలని అన్నారు. బాలికలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. బాలికలకు ఇబ్బందులు కలిగినపుడు 1098 చైల్డ్‌లైన్‌తో పాటు 100, 181 నెంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటి జ్యోతి, చైల్డ్‌లైన్ ప్రతినిధులు హన్మంత్‌రెడ్డి, నర్సింలుగౌడ్, ఎం.రమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలిక దినోత్సవం


మేడ్చల్‌లో నిర్వహించిన బాలిక దినోత్సవం

**మేడ్చల్, అక్టోబర్ 11, ప్రభాతవార్త ః**
మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పటిష్టంగా ఉండి అడ్డంకులను అధిగమిస్తామని బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో, మేడ్చల్ ఎంపీడీవో రమాదేవి, ఐసీడీఎస్ సీడీపీవో ఉదయశ్రీ, సహగల్‌ఫౌండేషన్ ప్రిన్సిపల్ లీడ్ సలావుద్దీన్ సైఫీ, సిబ్బంది స్వాతి, సంతోష్, షీ టీం భరోసా కేంద్రం మహిళారక్షణ విభాగ సిబ్బంది, రావల్‌కోల్, మేడ్చల్, నూతన్‌కల్ పాఠశాలల విద్యార్థినీలు పాల్గొన్నారు.

## నేడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య శివకుమార్ కుటుంబానికి పరామర్శ

**బొంరాస్‌పేట్, అక్టోబర్11, ప్రభాతవార్త ః** తెలంగాణ రాష్ట్ర బిసి విద్యార్థి విభాగం కార్యనిర్వహక అధ్యక్షులు గుండెమోని శివకుమార్ తల్లి ఇటీవల మరణించినందున వారి కుటుంబాన్ని పరామర్శించడానికి బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య బుధవారం నాడు 11గంటలకు దుద్యాల్ మండల పరిధిలోని లగచర్ల గ్రామానికి రావడం జరుగుతుందని శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి బిసి నేతలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని అయన కోరారు.

# ఉపాధ్యాయుల కొరత తీరేది ఎప్పుడు..?

-అందని ద్రాక్షలా ఆంగ్లబోధన
-విద్యార్థులకు అందని యూనిఫాంలు


స్కావెంజర్లు లేక విద్యార్థులతో పనులు


రంగురంగు దుస్తులతో పాఠశాలకు వచ్చిన విద్యార్థులు.

**బషీరాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**
బషీరాబాద్ మండల పరిధిలో 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 47 మండల పరిషత్ పాఠశాలలు, 01 మండల పరిషత్తు ఉర్దూ మీడియం పాఠశాల ఉన్నాయి. ఒక్కొక్క పాఠశాలలో ఆయా సబ్జెక్టులతో పాటు ఒక ప్రధానోపాధ్యాయుడు ఉండాలి. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మండలంలో ఉపాధ్యాయుల కొరతో పిల్లలకు సరైన విద్య అందకపోవడంతో ఆయా గ్రామాలలో పిల్లల తల్లితండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గుచూపుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం 2022 సంవత్సరం జూన్ నుండి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లంలో విద్యాబోధన కొనసాగించేలా చర్యలు చేపట్టింది. దీనిని దృష్టిలో పెట్టుకున్న పేద ప్రజల పిల్లలు ఆయా గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల విద్య బోధన జరుగుందని సంతోషించిన నిరుపేద విద్యార్థులకు ఆంగ్లబోధన అందని ద్రాక్షలా దూరమాయ్యింది. మండలంలోని 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఆంగ్ల ఉపాధ్యాయులు లేక విద్యార్థుల చదువు ప్రశ్నార్థకంగానే మిగిలిపోనుంది. ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసే విధంగ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఉపాధ్యాయుల భర్తీ విషయంలో తెలంగాణ ప్రభుత్వం చాలా నిర్లక్ష్యం వహిస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు వార్తతో తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నారు.

**స్కావెంజర్ః** స్కావెంజర్లను తెలంగాణ ప్రభుత్వం తొలగించటంతో పాఠశాలల్లో శుభ్రత నామరూపాలు లేకుండా పోతుంది. ఇటు పారిశుద్ధ్య కార్మికులు రాక, అటు స్కావెంజర్లు లేక కొన్నిచోట్ల విద్యార్థుల చేతనే పాఠశాలలు శుభ్రం చేయిస్తున్న సంఘటనలు సైతం వెలుగులోకి వచ్చాయి. బడికి వచ్చి పాఠాలు నేర్చుకోవాల్సిన పిల్లలు పాఠశాలల్లో పని పిల్లలుగా దర్శనమిస్తున్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి స్కావెంజర్లను ఏర్పాటు చేయాలని పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం
### -వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్


లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్

**కోట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త :**
సీఎం రిలీఫ్ ఫండ్ కింద పేదలకు వరంలాంటిదని మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ అన్నారు. మంగళవారం నాడు మండల వ్యవసాయ మార్కెట్‌కమిటీ కార్యాలయంలో తాండూర్ శాసన సభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కోటపల్లి మండలంలోని గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 82,500/రూపాయల చెక్కులు నలుగురు లబ్ధిదారులకు అన్నాసాగర్ గ్రామానికి చెందిన పద్మమ్మకు, 24000/రూ, ఒగ్గలపూర్ గ్రామానికి చెందిన మల్లయ్యకు, 26000/రూ, లింగంపల్లి గ్రామానికి చెందిన నాగమణికి రూ, 20000/ వేలు బుగ్గాపురం, గ్రామానికి చెందిన మల్లేశంకు 12500/రూ, చెక్కుల ౨ లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. నిరుపేదలకు ఆరోగ్యపరమైన సమస్యల ద్వారా వివిధ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి మళ్లీ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా డబ్బులు అందించడం ఎంతో సంతోషించదగిన విషయమని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, సీనియర్ నాయకులు పతాంగె పాండు, లక్కాకుల మల్లేశం, సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి లాలప్ప, అనిల్ దొర, దినేష్, అన్నసాగర్ గ్రామకమిటీ అధ్యక్షులు కృష్ణ, లింగంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు అనంతరెడ్డి, బుగ్గాపురం నర్సింలుగౌడ్, కోటపల్లి గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు మోసిన్, ప్రధాన కార్యదర్శి సుశీల్ కుమార్, నర్సింలు, మైపాల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏ లోకి మార్చాలి
### -ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు రామన్నగారి శ్రీనివాస్

**వికారాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**
ముదిరాజులు బీసీ -డీ నుంచి బీసీ-ఏ లోకి మార్చాలని, ముదిరాజులకు మంచి రోజులు దగ్గరలో ఉన్నాయని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు రామన్నగారి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు అనుసరించి తెలంగాణాలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, ఉపాధి రంగాలలో న్యాయం చేయాలని ఆయన కోరారు. ఉమ్మడి రాష్ట్రం లో అత్యధిక జనాభా కలిగియుండి జనాభా ప్రాతిపదికన తగినంత రిజర్వేషన్ లేకపోవడం వల్ల ఆర్థికంగా సామాజికంగా వెనకబడి ఉన్న ముదిరాజులకు విద్య, ఉపాధి రంగాలలో రిజర్వేషన్ కల్పించుటకు అప్పటి సీఎం రాజశేఖర్‌రెడ్డిని ముదిరాజ్ మహాసభ జాతీయ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఒప్పించి అత్యధిక జనాభా ఉన్న ముదిరాజులు బీసీ-డీ గ్రూప్ నుంచి బీసీ-ఏ కు మార్పించి, జీ.వో నెంబర్ 15న ఫిబ్రవరీ 19, 2009లో ప్రభుత్వం ఇవ్వడానికి కృషిచేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ జీఓ నెంబర్.15 కు వ్యతిరేకంగా బీసీ-ఏ లో ఉన్న ఉపకు లాలు హైకోర్టు ఆశ్రయించడం వల్ల జీవో నెంబర్ 15 చెల్లదని హైకోర్టు ప్రకటిం చడం జరిగిందని, హైకోర్టు తీర్పువల్ల మెజారిటీ ప్రజలకు జరిగే అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకొని సుప్రీంకోర్టులో 2010లో అత్యధిక జనాభా ఉన్న ముదిరా జులకు న్యాయం చేయాలని స్పెషల్ లీవ్ పిటిషన్ కాసాని జ్ఞానేశ్వర్ దాఖలు చేశారని గుర్తుచేశారు. స్పెషల్ లీవ్ పిటిషన్ పై తుది తీర్పు మంగళవారం సుప్రీం కోర్టు వెలువరిస్తూ..బీసీ కమిషన్ కు, బీసీ ఉపకులాల కేటగిరి మార్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని, ముదిరాజులకు న్యాయం చేయాలని సుప్రీంకోర్టు ఆదేశిం చడం శుభ పరిణామమని సంతోషం వ్యక్తం చేశారు. గత 12 సంవత్సరాల నుండి ముదిరాజులు బీసీ-డీ నుంచి బీసీ-ఏ కు మారినప్పటికీ విద్యా, ఉపాధి రంగాల్లో కోర్టులో కేసు పెండింగ్లో ఉండడం వల్ల ముదిరాజులు తీవ్రంగా నష్టపో వడం జరిగిందని పేర్కొన్నారు.

ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు సుప్రీంకోర్టు తీర్పున ఒసరించి ముదిరాజులకు జనాభా ప్రాతిపదికన న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ముది రాజులు జనాభా ప్రాతిపదికన విద్యా ఉపాధి రంగాలలో రిజర్వేషన్ కొరకు, చట్ట సభలలో ప్రాతినిథ్యం కొరకు పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు.

# బిక్షాటనతో వీఆర్‌ఏల వినూత్న నిరసన


కొడంగల్ పట్టణంలో బిక్షాటనతో వీఆర్‌ఏల వినూత్న నిరసన


కోట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో వీఆర్‌ఏలను ముందస్తు అరెస్టు చేసిన ఎస్సై సత్యనారాయణ,

**కొడంగల్, అక్టోబర్ 11ప్రభాతవార్త**
సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన వీఆర్‌ఏల నిరవధిక సమ్మె రోజుకో తీరులో వినూత్నంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం 79వ రోజు వీఆర్‌ఏలు బిక్షాటనతో వినూత్నంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని కొరాణ షాపులు, హోటళ్ళు, వ్యాపారస్థుల దగ్గర బిక్షాటన చేశారు. వీఆర్‌ఏల సమ్మెకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య మద్దతుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వీఆర్‌ఏలు అర్ధాకలితో పస్తులుంటూ ఆర్థిక ఇబ్బందులతో అలమటిస్తు బతుకు భారమై కాలం వెళ్ళదీస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా నిండు సభలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. తక్షణమే పేస్కేల్ అమలుతో అర్హులైన వారికి ప్రమోషన్‌లు ఇవ్వాలని, 55 సంవత్సరాలు పైబడిన వారికి వారి కుటుంబాల్లోనే ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనస్సుతో వీఆర్‌ఏల న్యాయపరమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం కొడంగల్ మండల ఉపాధ్యక్షులు బాబు మైముద్, కిష్టమ్మ, అస్లాం, ఆనంద్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

### కోట్‌పల్లిలో వీఆర్‌ఏలు ముందస్తు అరెస్టు

**కోట్‌పల్లి, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** కోట్‌పల్లి మండల కేంద్రంలో మంగళవారం నాడు రాష్ట్ర వీఆర్‌ఏ జేఏసీ పిలుపు మేరకు 79వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా హైదరాబాద్‌లో మహిళ వీఆర్‌ఏలతో బతుకమ్మ ఆటపాటలతో నిరసన కార్యక్రమానికి వెళ్ళకుండా స్థానిక వీఆర్‌ఏలను పోలీసులు ముందస్తు ఆరెస్టు చేశారు. ఈసందర్భంగా జిల్లా వీఆర్‌ఏ జేఏసీ కన్వీనర్ కావలి బాలరాజ్ మాట్లాడుతూ. ముందస్తు ఆరెస్టులతోని ఉద్యమాన్ని అపలేరన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖ్యరి విడి సమస్యలను పరిష్కరించాలన్నారు. న్యాయమైన డిమాండ్ లను వెంటనే పరిష్కరించాలన్నారు. పేస్కేల్ విధానాన్ని అమలు చేసి వారసత్వ ఉద్యోగాలు ప్రకటించే వరకు ఉద్యమాన్ని అపేదిలేదని వారు పేర్కొన్నారు.

## బాలురతో సమానంగా బాలికలను ప్రోత్సహిద్దాం
### -సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు బాబురావు

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 11,(ప్రభాతవార్త):**
ప్రస్తుత సమాజంలో బాలురతో పాటు బాలికలకు ఎన్నో అవకాశాలు ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని గ్రామీణ స్థాయిలో బాలికలను మనందరం ప్రోత్సహిద్దామని సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు బాబురావు అన్నారు. మంగళవారం మండలంలోని జిల్లెడు గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగ అంగన్‌వాడి సూపర్‌వైజర్ వెంకటమ్మ పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో అనే నినాదానికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరఫర చేసిన యూనిఫామ్‌లను వారు పిల్లలకు అందించారు. ఈ కార్యక్రమంలో పతాంజలీ, అనీస్, సాయిరామ్, మనోహార్, వెంకటేష్, రాజు, కృష్ణయ్య, యాదమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.


పిల్లలతో కలిసి కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ బాబురావు

## సిఎం సహాయనిధితో పేదలకు సాయం


సిఎం ఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న రైతుబంధు సమితి సమన్వయకర్త అంజిరెడ్డి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ప్రైవేటులో వైద్యచికిత్స చేయించుకున్న పేదలకు ఆర్థికసాయం అందిస్తారని మండల రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడకు చెందిన రాముడి పెంటారెడ్డికి మంగళవారం సిఎం సహాయనిధి చెక్కును ఆయన అందజేశారు. పెంటారెడ్డి అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా ఆసుపత్రిలో బిల్లు పెద్దమొత్తంలో కావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి ధరఖాస్తు చేసుకున్నారు. ఈమేరకు సిఎం ఆర్ఎఫ్ నుంచి రూ.60వేలు మంజూరు అయ్యాయి. ఈమేరకు ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి చేతుల మీదుగా లబ్దిదారుడు పెంటారెడ్డికి చెక్కును అందుకున్నారు. ఆసుపత్రిలో చెల్లించిన బిల్లుకు సంబంధించి కొంతమొత్తం సిఎం ఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు.

## పీఎచ్‌డీ పూర్తి చేసిన ఏఆర్ కానిస్టేబుల్ సుదర్శన్‌ను అభినందించిన సీపి స్టీఫెన్ రవీంద్ర



**చేవెళ్ల, అక్టోబర్11, ప్రభాతవార్త :**
సైబరాబాద్ సీపి. స్టీఫెన్ రవీంద్ర ఏఆర్ కానిస్టేబుల్ సుదర్శన్ ను అభినందించారు, చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామానికి చెందిన ఘనపూరం సుదర్శన్ సీఏఆర్ హైడ్‌క్వార్టర్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు, ఉస్మానియా యూనివరిస్సటి తెలుగు శాఖలో ప్రో.కమలాకర శర్మ పర్యాక్షణలో తెలంగాణ జాతీయోద్యమ కథ సాహిత్యం అనే అంశం పై పీఎచ్‌డీ చేశారు, ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా ఏఆర్ కానిస్టేబుల్ సుదర్శన్ సీపి స్టీఫెన్ రవీంద్రను కలిశారు, సీపి స్టీఫెన్ రవింద్ర, కానిస్టేబుల్ సుదర్శన్‌ను అభినందించారు, భవిష్యత్‌లో మరింత ఉన్నత విజయాలు సాధించాలని అన్నారు. అనంతరం క్యాష్ రివార్డ్ అందజేసారు, కానిస్టేబుల్ సుదర్శన్ మాట్లాడుతూ సీపి సార్‌ను నన్ను అభినందించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు, గతంలో సురక్షా మరియు ఇతర పోలీస్ మ్యాగ్‌జీన్‌లకు పలు వ్యాసాలు రాశానని తెలిపారు.

## అర్చకులకు పెండింగ్ వేతనాలు అందించాలి
### -గ్రామీణప్రాంత అర్చకుల ఇబ్బందులను తొలగించాలి
### -డీడీఎన్ఎస్ జిల్లా అధ్యక్షులు లోకూర్తి జయతీర్ధాచారీ

**కొడంగల్, అక్టోబర్ 11ప్రభాతవార్త**
దేవాలయాల్లో స్వామివారికి నిత్యం కైంకర్యాలను నిర్వహించే అర్చకులకు పెండింగ్ వేతనాలను చెల్లించాలని దూప, దీప, నైవేద్య అర్చక సంఘం (డీడీఎన్ఎస్) జిల్లా అధ్యక్షులు లోకూర్తి జయతీర్ధాచారీ కోరారు. మంగళవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతు గత నాలుగు నెలలకు పైగా అర్చకులకు వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. చాలీ చాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న అర్చకులకు నాలుగు నెలలకు పైగా వేతనాలు అందకపోవడంతో మనోవేదనకు గురవుతన్నారని అన్నారు. ప్రభుత్వం నెకెల నెలా క్రమం తప్పకుండా అర్చకులకు వేతనాలు అందించాలని కోరారు. దూప, దీప, నైవేద్య పథకంలో భాగంగా అర్చకులకు రూ. 4వేలతో పాటు దైవ, దీప నైవేద్యాలకు రూ. 2వేలతో మొత్తం రూ. 6వేలు అందిస్తుందని, అర్చకులకు ప్రభుత్వం అందించే రూ. 4వేలు సరిపోకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా ప్రభుత్వం అర్చకులకు వేతనాలు అందిస్తు ఆదుకోవాలని ఆయన కోరారు.

## అయ్యప్ప కాలనీలో జిగేల్‌మంటున్న వీధి దీపాలు


అయ్యప్ప కాలనీలో విద్యుత్ స్తంబాలకు ఎల్ఇడి లైట్ల స్వీచాన్ చేస్తున్న సర్పంచ్

**నందిగామ అక్టోబర్11, ప్రభాతవార్త :**
నందిగామ మండలం అయ్యప్ప కాలనీలో విద్యుత్ దీపాలతో విరాజిమ్ముతుంది. అయ్యప్ప దేవాలయ కాలనీలతో పాటు పాత జాతీయ రహదారికి ఇరువైపులా ఎల్ఈడి లైట్లను సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి మంగళవారం గ్రామపంచాయతీ విద్యుత్ సిబ్బంది చెత స్తంభాలకు అమర్చారు. రానున్న దీపావళి పర్వదినం శుభ సందర్భంగా ప్రతి హామ్లెట్ గ్రామంలోని వీధులో ఎల్ఈడి లైట్లను ఏర్పాటు చేసి దీపకాంతులను తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జంగ సింధు, మల్లేష్, బిఆర్ఎస్ నాయకులు ప్రభు కుమార్, రమేష్, శేఖర్, వీరయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఆసరా పింఛన్ల పంపిణీ




**చౌడాపూర్ అక్టోబర్11, ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం నూతనంగా అందిస్తున్న ఆసరా ఫించన్ డబ్బులను మరియు కార్డులను, మండల పరిధిలోని మందిపాల్ గ్రామపంచాయతీలో సర్పంచ్ ప్రమీల చంద్రశేఖర్, ఎంపిటిసి చిలకల సత్తమ్మ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ...వృద్ధులకు, దివ్యాంగులకు మరియు ఒంటరి మహిళలకు ప్రభుత్వం అందజేస్తున్న ఆసరా పెన్షన్, లబ్ధిదారులకు చేయూతను అందిస్తుందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్ అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువ నాయకుడు మఠం రాజశేఖర్, చిలకల శంకర్, వార్డు మెంబర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత


చెక్కును అందజేస్తున్న మెకానిక్ బాబా

**ఆమనగల్లు, అక్టోబర్11, ప్రభాతవార్త:**
ఆమనగల్లు మండలం నుచ్చుగుట్టతండాకు చెందిన నేనావత్ నరసింహ భార్య నిర్మళ అనారోగ్యంతో బాధపడి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకున్నారు. చికిత్స నిమిత్తం బాధితురాలు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు పెట్టుకున్నారు. ఈమేరకు ఆమెకు రూ. 14వేలు మంజూరు చేసింది. కెఎన్ఆర్ సేవాదళం అధ్యక్షుడు మెకానిక్ బాబా మంగళవారం ఆమనగల్లులో నిర్మళకు సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈసంధర్భంగా మెకానిక్‌బాబా మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న నిర్మళకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయం మంజూరు అయ్యేలా కృషి చేసిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### చేవెళ్ల గురుకుల పాఠశాల, కళాశాలలో ఉపాధ్యాయులు కావలే

**మొయినాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** మండలంలోని తోల్కట్ట గ్రామ పరిధిలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల చేవెళ్ల స్వేచ్ఛా బాలికల పాఠశాల మరియు కళశాలలో తాత్కాలికి పద్దతిన ఆంగ్ల మద్యమంలో భోదించుట కోరకు ఉపద్యాయులు కావాలి అని చేవెళ్ల గురుకుల పాఠశాల ప్రన్సిపాల్ రమాదేవి ఒ ప్రకటనలో కోరారు, ఈ సందర్బంగా రమాదేవి మాట్లాడుతూ తాత్కాలిక పద్దతిన ఆంగ్లంలో భోదించుటకు ఉపద్యాయులు కావాల్సి ఉందని అవసరమున్న జబ్జేక్టులు జూనియర్ కళశాల ఆంగ్లము, వృక్షశాస్త్రం, లైబ్రెరియన్, పాఠశాలలో ఆంగ్లము భోధించుటకు తాత్కాలిక పద్దతిన కావాల్సి ఉందని కోరారు, వేతనాలు కళాశాల ఉపద్యాయులకు 23,400 రూ నెలసరి వేతనం ఉంటుందని, పి.జి.టి ఉపాధ్యాయులకు 18,200, లైబ్రెరియన్‌కు 14,170 వేతనాలు ఉంటాయని ఆసక్తిగలవారు ఒరిజనల్ సర్టిఫికెట్స్‌తో 12/10/2022 నాడు డెమో కోసం రావాల్సిందిగా కోరారు,